TITLE-CODE :-TELTEL 02068

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 320 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, 4 , మే , 2024 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 1 | ISSUE NO : 320 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday , 4 , May , 2024 | PAGES : 8 RS : 4 /-

## భయపడొద్దు, పారిపోవద్దు..

### రాహుల్ నామినేషన్‌పై మోదీ



**దుర్గాపూర్,మే,3:** రాయబరేలి నుంచి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీఅభ్యర్థిత్వం ఖరారు కావ డంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. అమేథీలో పోటీకి బయపడే ఆయన రాయబరేలి వైపు పరిగెత్తు తున్నారని వ్యాఖ్యానించారు. "ఎన్నికల్లో పాటీ చేయడానికి ఆ పార్టీ (కాంగ్రెస్) ప్రముఖ నేతలు భయప డుతున్నారని, ఆమె (సోనియా గాంధీ) పోటీకి దూరంగా వెళ్తున్నారని పార్లమెం టులో అప్పుడే చెప్పాను. ఆమె రాజస్థాన్ వెళ్లి అక్కడ నుంచి రాజ్యసభకు వచ్చారు. షెహజాదా (రాహుల్) వయనాడ్ సీటు కోల్పోనున్నా రని,ఆయన మరో సీటు వెతుక్కుంటా రని జోస్యం చెప్పాను. అమేథీలో పోటీకి భయపడు తున్నందనే రాయ బరేలి పారిపోతున్నారని చెప్పాను. ఎవరూ భయపడవద్దని వాళ్లు (కాంగ్రెస్) చెబుతుం టారు. భయపడ వద్దు, పారి పోవద్దు వారికి నేను చెబుతున్నాను" అని బర్ధమా న్‌లో జరిగిన ప్రచార సభలో మాట్లాడు తూ మోదీ అన్నారు.

## రాయ్‌బరేలీ నుంచి రాహుల్ నామినేషన్..



**న్యూఢిల్లీ,మే,3:**
గత కొన్ని రోజులుగా తీవ్ర ఉత్కంఠకు తెరదించుతూ ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలి స్థానాల అభ్యర్థులను కాంగ్రెస్ ఉదయం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ స్థానం అయినటువంటి రాయ్‌బరేలి నుంచి ఈ ఎన్నికల్లో రాహుల్ పోటీ చేస్తున్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్ ఖర్గే ఉన్నారు. అంతకుముందు నామినేషన్ దాఖలు చేయడానికి రాహుల్ కలెక్టరేట్‌కు వస్తున్నారని తెలియడంతో స్థానిక పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## గుజరాత్ వాళ్లే మనుషులా...

# తెలంగాణ వాళ్లు కాదా?

**ప్రధాని మోదీపై రేవంత్ రెడ్డి ఆగ్రహం**



- గుజరాత్‌కు లక్షల కోట్లు తరలిస్తున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ చచ్చిన పాము... బీజేపీ అబద్ధాల పుట్ట అని విమర్శ
- దేశ అభివృద్ధికి పీవీ ఆర్థిక సంస్కరణలే కారణమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ చచ్చిన పాము... బీజేపీ అబద్ధాల పుట్ట
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే,3, తెలంగాణ దిశ :
గుజరాత్‌కు ప్రధాని మోదీ లక్షల కోట్లు తరలిస్తున్నా రని... అక్కడి వారే మనుషులా, తెలంగాణ వాళ్లు కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి కాంగ్రెస్ జనజాతర సభలో పాల్గొన్న ఆయన మా ట్లాడుతూ... ఇందిరాగాంధీ, సోనియా గాంధీ ప్రాతి నిథ్యం వహించిన రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి రాహుల్ గాంధీ నామినేషన్ వేశారని... ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా చేసిన ఆర్థిక సంస్కరణలే దేశ అభివృద్ధికి కారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ టార్గెట్‌గా చెబుతున్న 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు పీవీ సంస్కర ణలే పునాదులు అన్నారు.బీజేపీ నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని... తెలంగాణకు ఏం తెచ్చారో... ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆరోపించారు. సింగరేణిలో 50వేల మంది ఉ ద్యోగులు పని చేస్తున్నారని... ఇది నల్ల బొగ్గు కాదు... నల్ల బంగారమన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంచిర్యాల కరకట్ట, సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రి మంజూరుకు కృషి, పెద్దపల్లికి చాలా పెద్ద చరిత్ర ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దపల్లి అభివృద్ధి చెందలేదన్నారు. వా ట్సాప్ యూనివర్సిటీ ద్వారా బీజేపీ అబద్ధపు ప్రచారం చేస్తోందని విమర్శిం చారు. విభజన హామీలు ఒక్కటీ అమలు చేయలేదని మండిపడ్డారు. సింగరేణి మూత బడే పరిస్థితి ఉంటే కేంద్రంతో మాట్లాడి రూ.1000 కోట్లు మంజూరు చేయించిన ఘనత కేకేది అన్నారు.

### రాయ్‌బరేలీలో రాహుల్

## గాంధీకి ఓటమి తప్పదు

బెంగళూరు,మే,3:
ఎన్నికల ముందు నుంచి ఎంతో ఉత్కంఠ రేపిన కాంగ్రెస్ కంచుకోట నియోజకవర్గాలు అమేథీ, రాయ్‌బరేలీలలో ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఈ క్రమంలో రాయ్‌బరేలీ నుంచి పోటీకి నామినేషన్ కూడా దాఖలు చేసిన రాహుల్ గాంధీపై కేంద్రహోం మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీలోనూ బరిలో ఉన్నారు. శుక్రవారం కర్ణాటకలోని చిక్కోడిలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన అమిత్ షా.. ఈసారి కూడా రాయ్‌బరేలీ నుంచి నామి నేషన్ వేశారు. ఈ ప్రయోగం కూడా విఫలమవు తుందని తెలుసు, 'ఈ వేదిక నుంచి రాహుల్ గాంధీకి ఒక విషయం చెప్పాలనుకుం టున్నాను. ఈ ఎన్నికల్లో రాహుల్ బాబా రాయ్‌బరేలీ నుంచి తమ బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ చేతిలో భారీ తేడాతో ఓటమి తప్పదు. ఇదే సమయంలో దేశంలో కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని, అయితే ముఖ్య మంత్రిగా, ప్రధానిగా మోడీకి అవినీతిమచ్చ లేదని, దేశాభివృద్ధికి పాటుపడు తున్నారని అమిత్‌షా అన్నారు.



### పార్లమెంట్ ఎన్నికల తర్వాత

## కేసీఆర్ శకం ముగుస్తుంది..

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

హైదరాబాద్,మే,3 ,తెలంగాణ దిశ :
పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ శకం ముగుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా తీన్మార్ మల్లన్న నామినేషన్ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మొదటి ప్రాధా న్యత ఓటుతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలన్నారు. కేసీఆర్ అక్రమాలను నిజాయితీగా బయటపెట్టిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ శకం ముగుస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసిఆర్ ఎన్డీఏ కూటమిలో ఉన్నాడా ఇండియా కుటుంబంలో ఉ న్నాడా? అని ప్రశ్నించారు. కేసి ఆర్ మాటలు వింటుంటేఆయన ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి బాగాలేదేమో అనిపిస్తుందన్నారు. ఆర్ఆర్ టాక్స్ అంటూ మోడీ దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. (ఆదాని, అంబానీ) టాక్స్ వసూలు చేస్తూ దేశ సంపదనను చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే సమావేశాల్లో జీవో నెంబర్ 46 ను రద్దు చేస్తామన్నారు.



## ఐఎంజీ భూములు ప్రభుత్వానివే..



**- సుప్రీంకోర్టులో కేసు డిస్మిస్**

హైదరాబాద్,మే,3 ,తెలంగాణ దిశ :
ఐఎంజీ భారత అనే సంస్థకు కేటాయించిన భూములు ప్రభుత్వానివేనని మరోసారి స్పష్టమైంది. ఎకరం రూ.50 వేలకే కట్టబెట్టిన అప్పటి చంద్రబాబు ప్రభుత్వాన్ని గతంలోనే హైకోర్టు తప్పుపట్టింది. దీంతో తెలంగాణ ప్రభుత్వ ఖాతాలో ఏకంగా రూ.25 వేల కోట్ల విలువైన భూమి చేరింది. 2006 నుంచి నడుస్తోన్న ఈ భూ వివాదం మలుపు తిరిగింది. అత్యంత ఖరీదైన భూమిని ఓ అనామక కంపెనీకి కట్టబెట్టడం.. అది కూడా ఆ సంస్థ ఉద్భవించిన కేవలం నాలుగు రోజులకే అప్పగించడంపై చంద్రబాబు నాయుడిపై పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. కేబినేట్ తీర్మానం కూడా లేకుండానే జీవో ద్వారా అప్పగించడం పట్ల 2003లో దుమారం రేగింది. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టగానే ఐఏంజీకి కేటాయించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నది.

## కాంగ్రెస్‌తో ఉన్నది ఇసుక దొంగలు..



**హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు**

సిద్దిపేట,మే,3,తెలంగాణ దిశ :
కాంగ్రెస్ పార్టీతో ఉన్నది ఇసుక దొంగలు, కాంట్రాక్టర్లు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతో మాత్రం అసలైన కార్యకర్తలు ఉన్నారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పరిధిలోని చండూరులో నిర్వహించిన రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. భువనగిరి పార్లమెం ట్‌లో గులాబీ జెండా ఎగురబోతుంది. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. అయితే తిట్లు, లేకపోతే ఓట్లు కాంగ్రెస్ పని. మొదటి హామీ నెలకు రూ. 2500 మహిళలకు వేస్తాం అన్నారు. మహిళలకు రూ. 10 వేలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది. రెండో హామీ రూ. 15 వేలు రైతుబంధు ఇవ్వలేదు. బీఆర్ఎస్ పార్టీ కరోనా కష్ట కాలంలో ఉద్యోగుల జీతాలు బంద్ పెట్టి రైతులను ఆదుకుంది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రేవంత్ రెండు లక్షల రుణమాఫీకి అందరి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టిండు.

## అమేథీ కాంగ్రెస్ అభ్యర్థిగా కిషోరి లాల్ శర్మ..!



**న్యూఢిల్లీ,మే,3:**
ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ తమ కంచుకోటలైన రాయ్‌బరేలీ, అమేథీకి అభ్యర్థుల్ని ప్రకటించింది. రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ఇన్నాళ్లు సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానం నుంచి రాహుల్ పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన తర్వాత వయనాడ్ నుంచి పోటీ చేసిన ఆయన మళ్లీ ఉత్తర ప్రదేశ్ నుంచి బరిలోకి దిగారు. ప్రస్తుతం ఇతని గురించి ఆసక్తి నెలకొంది. కిషోరీ లాల్ శర్మ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు. పంజాబ్ లూథియా నాకు చెందిన ఈయన 1983లో రాజీవ్ గాంధీతో కలిసి రాయ్‌బరేలీ, అమేథీలో అడుగుపెట్టారు. సోనియాగాంధీ రాజకీయా ల్లో వచ్చిన తరుణంలో ఆమె వెన్నంటే నిలిచా రు. సోనియా గాంధీ అమేథీ సీటును రాహుల్ గాంధీకి వదిలిపెట్టి, కిషోరి లాల్ శర్మ అమేథీ మరి యు రాయ్‌బరేలీ నియోజకవర్గాల్లో కీలకంగా వ్యవహరించారు. శుక్రవారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో రాయ్ బరేలీ, అమేథీ నుంచి రాహుల్ గాంధీ, కిషోరీ లాల్ శర్మ నామినేషన్లు దాఖలు చేశారు. ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికలు జూన్ 1 వరకు ఏడు దశల్లో జరగనున్నాయి.

## ఎన్నికల కారణంగా కేజ్రీవాల్ బెయిల్ అంశాన్ని పరిశీలిస్తాం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,మే,3:**
ఎన్నికల కారణంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు శుక్రవారంనాడు పేర్కొంది. మే 7న పిటిషన్‌ను విచారిస్తామని తెలిపింది. వాదనలు వినిపించేందుకు సిద్ధమై రావాలని ఈడీ తరఫు న్యాయవాదులకు జస్టిస్ ఖన్నా, దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. "కోర్టు బెయిల్ ఇస్తుందని ఇరువర్గాలు ఊహించవద్దు. బెయిల్ ఇవ్వచ్చు, ఇవ్వకపోవచ్చు. ఢిల్లీ సీఎంకు తాత్కాలిక బెయిల్ ఇస్తే అమలు చేయాల్సిన షరతులతో ఈడీ మా ముందుకు రావాలి" అని ధర్మాసనం పేర్కొంది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి హోదాలో ఏ ఫైళ్లపై తకం పెట్టవచ్చనే విషయాన్ని కూడా పరిశీలించాలని దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. "కోర్టు బెయిల్ ఇస్తుందని ఇరువర్గాలు ఊహించవద్దు. బెయిల్ ఇవ్వచ్చు, ఇవ్వకపోవచ్చు.



# ఘనంగా ప్రారంభమైన చీర్యాల శ్రీలక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు






**కీసర, తెలంగాణ దిశ :**శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి సోమవారం వరకు జరగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం వ్యవస్థాపకులు, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రతిరోజు గణపతి పూజ, అగ్ని స్థాపన,రక్షా బంధన్, శ్రీ సుదర్శన నరసింహ యాగం,శ్రీ విష్ణు సహస్రనామ సాముహిక పారాయణం, పుణ్యవచనం, తీర్థప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజున గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి శోభాయాత్రను ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం బ్రహ్మోత్సవాలు భాగంగా సంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరం,అన్నదాన కార్యక్రమాలను దేవాలయ వ్యవస్థాపక




ధర్మకర్త మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ గాయత్రీ వేద విద్యా పరిషత్ ఆచార్యుల ఆదేశాల మేరకు పంచ రాత్ర ఆగమం ప్రకారం వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండల ఎంపీపీ మల్లారపు ఇందిరా, ఆలయ ధర్మకర్త శ్రీహరిచీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, చీర్యాల గ్రామ ప్రజలు,పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఈటల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం


## కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. శుక్రవారం డివిజన్ అధ్యక్షులు సాయినేతతో కలిసి దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, పోచమ్మబస్తీ, నరసింహ బస్తి, కట్ట మైసమ్మ బస్తీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు అదేవిధంగా డోర్ స్టిక్కర్లను అతికిస్తూ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నరేంద్ర మోడీ హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వడగండ్ల వాన బీభత్సం

**భద్రాచలం, తెలంగాణ దిశ :** చాలా రోజుల నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఉపశమనం పొందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో చాలా రోజుల నుంచి ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మొదలైన వేడి, రాత్రి పది గంటల వరకు వేడి గాలులు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భగ్గుమంటున్న ఉష్ణోగ్రతలతో చిన్న పిల్లలు వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. భారీగా ఉన్న ఉక్కపాతతో తడిసి ముద్ద అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కరుణించిన వానదేవుడు భారీ వర్షం కురిపించడంతో కొంతవరకు వాతావరణం చల్లబడింది. శుక్రవారం సాయంత్రం చాలా సేపు భారీ ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో ప్రారంభమైన వర్షం వడగండ్లతో కూడిన వర్షం సుమారు గంటసేపు కురిసింది. దుమ్ముగూడెం మండలం తురుబాకలో పిడుగులు పపడి మంటలు చెలరేగడంతో తాటి చెట్లు దగ్ధమయ్యాయి. చాలా రోజుల నుంచి ఎండ వేడితో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షం పడటంతో కొంతవరకు ఉపశమనం పొందారు.




# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్






**మేడ్చల్ కలెక్టరేట్, తెలంగాణ దిశ :**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కీసర మండలంలోని బోగారంలోని హెూలీ మేరీ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్ లో పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లను,ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. మే 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులందరూ వినియోగించుకునేందుకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో రజిని, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి ఈటెలను గెలిపిస్తే కేంద్ర మంత్రిగా అభివృద్ధికి కృషి

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ విఎస్ఎస్. ప్రభాకర్




చర్లపల్లి, తెలంగాణ దిశ :దేశ రక్షణ ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమవుతుందని ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ విఎస్ఎస్. ప్రభాకర్ అన్నారు. బిజెపి అంటే భరోసా, బిజెపి అంటే అభివృద్ధి, సంక్షేమమని అన్నారు.శుక్రవారం రాత్రి చర్లపల్లి డివిజన్ ఐజి (ఇందిరా గృహకల్ప) కాలనీలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు డి. నాదం అధ్యక్షతన స్ట్రీట్ స కార్నర్ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర సహకారం లేనిదే రాష్ట్రం అభివృద్ధి చెందదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు ఇచ్చారన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. 14 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారని, మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 11.22 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు, ముద్ర యోజన ద్వారా 61.87 లక్షలకు పైగా ముద్ర రుణాలు ఇచ్చారని అన్నారు. అందులో 58 శాతం మహిళలకే ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 22.23 లక్షల మందికి పైగా మహిళలకు, బాలలకు బలవర్ధకమైన పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించినట్లయితే కేంద్రంలో మంత్రి అవుతారని ఇక్కడ ఉన్న సమస్యలన్నీ త్వరితగతిన పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు, బిజెపి అధికార ప్రతినిధి ఎం. లక్ష్మణ్ గౌడ్, స్థానిక బిజెపి సీనియర్ నాయకులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# సునీతమ్మ గెలుపు.. అభివృద్ధికి మలుపు




**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నిజాంపేట్ కార్పొరేషన్ చైర్మన్ నీల కోలన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా 13, 14 డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, అర్హులైన వారందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిగిలిన హామీలను అమలు చేసేందుకు పార్లమెంట్ ఎన్నికలలో చెయ్యి గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

# సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలి

## పట్నం సునీతా మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి



**కీసర, తెలంగాణ దిశ :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి కోరారు. శుక్రవారం మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి అధ్యక్షతన దమ్మాయిగూడ పట్టణ మహిళా కాంగ్రెస్ సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా రినీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిందన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, అర్హులైన వారందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంలో మహిళలకు ప్రాముఖ్యత కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిగిలిన హామీలను అమలు చేసేందుకు పార్లమెంట్ ఎన్నికలలో చెయ్యి గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ సునీత మహేందర్ రెడ్డి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# కుత్బుల్లాపూర్ లో రేవంత్ రెడ్డి రోడ్డు షో సక్సెస్

**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ లో చేపట్టిన రోడ్ షో విజయవంతమైంది.రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయడంలో స్థానిక నాయకులు జన సమీకరణలో పోటీపడ్డారు.

ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారి నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యమంత్రి రోడ్డు షో అనంతరం స్థానిక నాయకులు గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఈ ప్రచారంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ మైనంపల్లి హన్మంత రావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు



నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ బంద్రు శోభారాణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## యువభారత్... వృద్ధ పాలకులు...!

భారత జనాభా 140 కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. ఇక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కూడా మనదే. ఇక జనాభా అత్యధికంగా ఉన్న యువ భారత్‌కు కొదువలేదు. మొత్తం జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే. సగటు వయసు 29 కన్నా తక్కువగా ఉంది. అందుకే భారత్‌ను యువ దేశం అని పిలుస్తారు. దేశం యువతది.. కానీ పాలకులు మాత్రం వృద్ధులు. 20 ఏళ్లుగా ఎన్నికైన ఎంపీల వయసు పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది.స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరు 17 లోక్‌సభలు పూర్తయ్యాయి. అంటే 17సార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1999లో 13వ లోక్‌సభ నుంచి 2019లో జరిగిన 19వ లోక్‌సభ వరకూ ఎంపికైన ఎంపీల సగటు వయసు 50 ఏళ్లు దాటింది. 2014, 2019 ఎన్నికల్లో ఎంపీలు అయిన వారిలో సగటు వయసు ఏకంగా 55 ఏళ్లు దాటింది.భారత దేశంలో ఎంపీగా పోటీ చేయడానికి అర్హత వయసును రాజ్యాంగం 25 ఏళ్లుగా నిర్ధారించింది. అయినా ఎన్నిక అవుతున్న వారు మాత్రం 50 ఏళ్లుదాటిన వారే కావడం గమనార్హం. వయసు మళ్లినవారు ఎక్కువవుతున్న కొద్దీ.. యువ ఎంపీల ప్రాధాన్యం తగ్గుతోంది. 17వ లోక్‌సభకు ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడైన ఎంపీ షఫీకర్ రెహ్మాన్ బార్క్. ఈయన ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఇక ఈ లోక్‌సభలో అత్యంత పిన్న వయస్కురాలు అయిన ఎంపీ చంద్రాని ముర్ము. ఒడిశాలోని కియోంజార్ స్థానం నుంచి గెలిచారు.2011 జనాభా లెక్కల ప్రకారం.. భారతీయ జనాభాలో 11 శాతం మంది 25?30 ఏళ్ల మధ్యవారే. 2019 లోక్‌సభలో ఈ వయసు వారు కేవలం 1.5 శాతం మంది కూడా లేదు. ఇక 2011 జనాభా లెక్కల ప్రకారం.. 25 శాతం కంటే ఎక్కువ మంది 25?40 మధ్య వయసు వారే ఉన్నారు. అయితే ఈ వయసు వారు 17వ లోక్‌సభలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారు.ఇక ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. మరి ఈసారైనా యువతకు అంటే 25?40 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుందో లేదో చూడాలి. మరో వైపు పంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయంటే.. ప్రపంచమంతా మనవైపే చూస్తుంది. ప్రస్తుతం 18వ లోక్‌సభ కోసం సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది. ఈసీఈసారి ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములయ్యేందుకు ప్రవాస భారతీయులు ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా కేరళ నుంచి విదేశాలకు వెళ్లినవారిలో.. వేల మంది స్వదేశీ బాట పట్టారు. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఆశ్రయిస్తున్నారుఇక కేరళ రాష్ట్రంలోఎన్నార్ఐ ఓటర్లుగా 89,839 మంది నమోదు చేసుకున్నారు. కోజికోడ్‌లో(సుమారు 36 వేలు), మళప్పురంలో(15 వేలు), కన్నూర్‌లో (13 వేలు)తో పాటు పళక్కడ్, వయనాడ్, వడకర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నారు. వీరిని పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు రాజకీయ పార్టీలు విదేశాల్లోనూ ప్రచారం చేశాయి. స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశాయి.ఇక మాతృదేశ భవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు కేరళ వాసులు స్వరాష్ట్రానికి వస్తున్నారు. కేరళలో అక్షరాస్యత శాతం కూడా ఎక్కువ. అందుకే ప్రజాస్వామ్యంపై గౌరవం కూడా ఎక్కువే. అందుకే ప్రనజాస్వామ్య పరిరక్షణకు మేమే సైతం అంటూ ఖర్చుకు వెనుకాడకుండా స్వదేశానికి తరలి వస్తున్నట్లు రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారుఎందుకంటే.. అన్ని పార్టీల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో యువ నేతలకు టిక్కెట్లు రావడం లేదు. ఫలితంగా ప్రజలు కూడా పార్టీల ప్రాతిపదికన నేతలను ఎన్నుకుంటున్నారు.

## ఆధారాలున్నా డబ్బులు సీజ్ చేస్తున్న అధికారులు

# ఇబ్బందులు పడుతున్న సామాన్యులు







వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, అధికారులు (ఫైల్ ఫోటోలు)

ఘట్కేసర్,తెలంగాణ దిశ :ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో దొరికిన డబ్బులకు ఆధారాలు చూపించినప్పటికీ సీజ్ చేసి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చర్లపల్లి కాలనీల సంఘాల సమాఖ్య అడ్మిన్ వేంపల్లి పద్మా రెడ్డి శుక్రవారం రాచకొండ సిపి తరుణ్ జోషికి ఫిర్యాదు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ తనిఖీల కారణంగా పేదలు ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా గురువారం పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడకు చెందిన గ్రహిణి, తన సోదరి అండాలు అప్పులు ఇతర ఇంటి అవసరాల కోసం ఘట్కేసర్ యూనియన్ బ్యాంక్ నుంచి బంగారం కుదువ పెట్టి డబ్బులు తీసుకుందని తెలిపారు. ఇలా తీసుకున్న లోను మొత్తం మూడు లక్షల 99 వేల రూపాయలతో అన్నోజి గూడెం వెళుతుండగా ఘట్కేసర్ ఎస్ ఐ శ్రీకాంత్ దారిలో ఘట్కేసర్ పెట్రోల్ పంపు దగ్గర బతిమిలాడిన వినకుండా సీజ్ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు నుంచి బంగారం కుదవపెట్టి డబ్బులు తీసుకోవడం జరిగిందని చెప్పి, అందుకు సంబంధించిన రసీదులను చూపించినా, సదరు సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్ మా సోదరి అండాలు మాటలు వినకుండా సీజ్ చేయడం దారుణమన్నారు. ఈ విషయంలో తమరు దృష్టి సారించి ఎన్నికల కోడ్ నియమ, నిబంధనలు ప్రకారం సోదాలు చేసే క్రమంలో డబ్బులకు ఆధారాలు చూపించిన సదరు పోలీస్ అధికారులు సీజ్ చేయడం అమాయక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయటమేనన్నారు.దయచేసి అండాలు కుటుంబానికి న్యాయం చేయాలని, అదే విధంగా డబ్బులు తీసుకువెళ్లే క్రమంలో పక్కాగా ఆధారాలు చూపించే వాళ్లు ఇబ్బందులకు గురిచేయవద్దని ఆయన కోరారు.

# స్వచ్ఛత ఇంకెంత దూరం?

### ఇంటింటా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది కొరత



ఇచ్ఛాపురం, శ్రీకాకుళం :జిల్లాలోని నగర, పురపాలికలు స్వచ్ఛ ప్రాంతాలుగా మార్చాలంటే ప్రభుత్వానికి ఇంకా చాలా చిత్తశుద్ధి అవసరం. శ్రీకాకుళం నగరపాలిక, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం పురపాలికల్లో రోజుకు 126 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో 110 టన్నుల చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా చాలా ప్రాంతాల్లో చెత్త కన్పిస్తోంది. సేకరించిన చెత్తను పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసేందుకు అనుకూలంగా డంపింగ్‌యార్డులను నవీకరించాల్సి ఉంది. యార్డుకు చేరిన చెత్తను విభజించి, కుండీలు, చప్టాల ద్వారా ఎరు వుగా మార్చేందుకు ఇంకా నిర్మాణాలు, వసతులు సమకూర్చాల్సి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తి స్థాయిలో సేకరించి, మొత్తాన్నీ విశాఖపట్నం విద్యుదుత్పత్తి కేంద్రానికి పంపించాల్సి ఉండగా ఇందుకూ వాహనాల కొరత ఉంది. ఇచ్ఛాపురాన్నే తీసుకుంటే ఇక్కడ రోజుకు ట న్ను పాలిథిన్ వ్యర్థాలను సేకరిస్తున్నారు. అంటే వారానికి ఏడు టన్నులు కాగా పూర్తి స్థాయిలో సేకరిస్తే ఇది పది టన్నులకుపైనే ఉంటుంది. ఇందులో నాలుగు టన్నులు మాత్రమే విశాఖపట్నానికి పంపిస్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ఇదే సమస్య ఉంది. రీసైకిల్ కాని పాలిథిన్ వ్యర్థాలు ఇంకా పెద్దమొత్తంలో కనబడుతున్నాయి. వీటి నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉంది. కాలువలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో వీటిని పడేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోంది. నేషనల్ గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు రిసైకిల్ అయ్యే ప్లాస్టిక్ విశాఖపట్నంకు తరలిస్తుండగా, రీసైకిల్ కాని ప్లాస్టిక్ ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. శ్రీకాకుళం నగరం చాపురం ప్రాంతంలోని ఓ వీధిలో రహదారిపై చెత్త నగరంలో పారిశుద్ధ్యం కోసం నెలకు సుమారు రూ.65 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది 500 మంది, రెగ్యులర్ సిబ్బంది 73 మంది ఉన్నారు. గతేడాది విలీన పంచాయతీలు నగరపాలికలో కలిసిపోవడంతో మరో 150 మంది సి బ్బంది అవసరముంది. అందుబాటులో 42 వాహనాలుండగా మరో 15 అవసరముంది. ఇక్కడ సేకరిస్తున్న చెత్తలో 25-30 టన్నులు విశాఖపట్నంలోని ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తున్నారు, 25 టన్నుల వరకు స్థానిక ఖాజీపేటలోని వర్మీ కంపోస్టు తయారీ, బయోగ్యాస్ ప్లాంట్‌లకు తరలిస్తున్నారు. చెత్త సంపదకేంద్ర పూర్తిస్థాయిలో చాలకపోవడంతో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని, అనుమతి రాగానే ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.

## పనులు మొదలు.. అంతలోనే పగుళ్లు



ముదిగుబ్బ, : ఓ వైపు రోడ్డు నిర్మాణం చేపడుతుండగానే మరో వైపు పది రోజులకే పగుల్లిచ్చింది. ఇది చూసిన వాహనదారులు, ప్రజలు అవాక్క వుతున్నారు. ముదిగుబ్బ మండలంలోని మలకవేములక్రాస్ నుంచి దొరిగల్లు - పులివెందుల ఘాట్ రోడ్డు వరకు 23 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి రూ.6,93,47,000 నిధులు మంజూరయ్యాయి. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రోడ్డు నిర్మించేందుకు 2022 ఫిబ్రవరి 14న ధర్మవరం కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి శంకుస్థాపనచేశారు. పనులు ప్రారంభించడంలో గుత్తేదారులు ఆలస్యంచేసి రెండు నెలల కిందట రోడ్డు చదునుచేసి పనులు ప్రారంభించారు. కదిరి మండలంలోని రాచవారిపల్లితండా నుంచి గొల్లపల్లి వరకు మొదట నిర్మించిన తారురోడ్డు పది రోజులకే పగుల్లిచ్చింది. అతితక్కువ మందంతో తారురోడ్డు నిర్మించడమే ఇందుకు కారణమని వాహనదారులు వాపోతున్నారు. కొండగట్టుపల్లి నుంచి తప్పెటవారిపల్లి మీదుగా మల్లేపల్లి, టీఎన్ పాళ్యం వరకు తారు రోడ్డు నిర్మిస్తుండగానే మొదట నిర్మించిన రోడ్డు పగుల్లి వ్వడంతో గుత్తేదారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పెనుకొండ పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా... రోడ్డు నాణ్యతను పర్యవేక్షిస్తామని, తక్కువ మందంతో వేసి ఉంటే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అక్రమ తవ్వకాలు అడ్డుకోలేరా?



నరసరావుపేట:మట్టి మాఫియా స్వార్థానికి కొండలు కరిగిపోతున్నాయి. అక్రమంగా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. భారీయంత్రాలు పెట్టి రాత్రిపగలు తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. కొన్నాళ్లుగా నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతుండటంతో కొండ ప్రాంతంలో భారీ గోతులు ఏర్పడి వర్షపునీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ప్రజాప్రతినిధి అండతో ఇద్దరు అనుచరులు యథేచ్ఛగా కొండను తవ్వుతున్నారు. అధికార పార్టీ అండతో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. భూగర్భగనులశాఖ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమ తవ్వకాలను నిర్ధారించి రూ.లక్షలు జరిమానా వేసినా తవ్వకాలు ఆగకపోవడం కొసమెరుపు. ఇదీ నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో అక్రమ తవ్వకాలు తీరు. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో నాణ్యమైన గ్రావెల్ లభిస్తోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారికి సమీపంలోనే కొండ ఉండటం, మట్టి తవ్వకాల ప్రాంతం వరకు మార్గం ఉండటంతో భారీయంత్రాలు పెట్టి కొండను కొల్లగొడుతున్నారు. మండలానికి చెందిన ఇద్దరు స్థానిక అధికారపార్టీ నేతలు మట్టి తవ్వకాలు, తరలింపులో కీలకపాత్ర పోషిస్తున్నారు. మట్టితో వ్యాపారం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణం పరిసరాల్లో ప్రైవేటు వెంచర్లు భారీగా రావడం వీరికి కలిసొచ్చింది. వెంచర్లలో రోడ్లు వేయడానికి లోతట్టు ప్రాంతాల్లో మట్టి పోసి చదును చేయడానికి వేల ట్రక్కుల మట్టి అవసరమ వుతోంది. ఇదే అదునుగా కొండను తవ్వి ప్రైవేటు వెంచర్లకు సరఫరా చేస్తున్నారు. రెవెన్యూ పోరంబోకు భూమి కింద కొండలో కొంత ప్రాంతం ఉండటంతో అక్కడ తవ్వుతున్నారు. ఇక్కడ మట్టిని నింపుకున్న టిప్పర్లు నకరికల్లు తహశీల్దారు కార్యాలయం మీదుగా నరసరావుపేట వెళుతున్నాయి. అయినా రెవెన్యూ యంత్రాంగం మట్టి లారీలను ఆపే ప్రయత్నం చేయడం లేదు. ఇటీవలే కొండ సమీపంలో ఒకరు అనుమతులు తీసుకుని తవ్వకాలు చేస్తున్నారు. మరో ఇద్దరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి తరలిస్తున్నా చర్యలు తీసుకోవడానికి యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. రాజకీయ నేతల అండదండలు ఉన్నందున అటువైపు వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రోజువారీగా ఎన్ని క్యూబిక్‌మీటర్లకు అనుమతులు తీసుకుంటున్నారు? ఇప్పటివరకు ఎంత పరిమాణానికి అనుమతులు తీసుకున్నారు? తవ్విన ప్రాంతంలో తరలించిన పరిమాణం ఎంత? అన్న లెక్కలు తీస్తే అక్రమాలు బహిర్గతమవుతాయి. త్రిపురాపురం కొండ కింది వైపు నుంచి భారీ యంత్రాలతో మట్టి తవ్వి తరలిస్తున్నారు. ఇవి కొన్నాళ్లు కొనసాగితే కొండ ఆనవాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కొండ పైభాగానికి వెళ్లే కొద్దీ అటవీశాఖకు చెందిన అటవీప్రాంతం ఉంది. కొండకు ఒకవైపు నుంచి తవ్వకాలు చేస్తున్నారు. ఒక్కొక్క టిప్పరు రూ.6వేల నుంచి అమ్మకాలు చేస్తున్నారు. దూరాన్ని అనుసరించి ధర పెంచుతున్నారు. దీంతో తవ్వకాలు చేస్తున్న నేతలకు రూ.లక్షల్లో సొమ్ము జేబులోకి వెళుతోంది. అనుమతులు లేకపోవడంతో రాయల్టీ రూపంలోనూ ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. స్థానిక నేతలకు మట్టి తవ్వకాలు కల్పవృక్షంగా మారడంతో ఎంత తవ్వుకుంటే అంత సొమ్ము అన్నట్లు కాసుల పంట పండుతోంది.

## చెరువు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాలి : సిపిఎం



తాడేపల్లి :ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం చెరువు ప్రాంతంలో సమగ్రంగా రోడ్లు నిర్మాణం చేపట్టాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చెరువు ప్రాంతంలో రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వెంకటరెడ్డిని కలిసి రోడ్లు సరిగా లేనందున పరిసరాలలో వాడిన మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో రోడ్లు పల్లంగా ఉండడం వలన వర్షపు నీరు నిలిచి, రాత్రి వేళల్లో దోమలు అధికంగా ప్రబలుతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల నివసించే చెరువు ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

# అక్రమంగా పొగాకు బేళ్ల రవాణా!



టంగుటూరు:లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న పొగాకు బేళ్లను

టంగుటూరు పొగాకు బోర్డు విజిలెన్స్ అధికారుల బృందం జరుగుమల్లి మండలం కామేపల్లి సమీపంలో దాడి చేసి పట్టుకుంది. సంబంధిత వివరాలను అధికారులు వెల్లడించారు. వేలం కేంద్రం నిర్వాహకులు అట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో కొందరు వ్యాపారులు వారిని మభ్యపెట్టి పొన్నలూరు, కందుకూరు, కనిగిరి ప్రాంతాల నుంచి తక్కువ ధరకు భారీ ఎత్తున కొనుగోలు చేశారు. ఈ క్రమంలో లారీల్లో టంగుటూరు వైపు తరలిస్తుండగా శనివారం అర్ధరాత్రి రైతులు అందించిన సమాచారం మేరకు రెండు లారీలను పట్టుకున్నారు.

## ఇళ్ల తొలగింపు నోటీసులపై రాస్తారోకో

గుంటూరు : స్థానిక విద్యానగర్ నుండి సుద్దపల్లి డొంక పంప్ హైస్ వరకూ ఏర్పాటు చేసిన యుజిడి పైప్‌లైన్ కూలిపోయే స్థితిలో ఉన్నందున, పైప్‌లైన్‌పై ఉన్న ఇళ్ల తొలగింపునకు స్థానిక పాతగుంటూ రులోని జున్నూషాహిద్ నగర్ వాసులకు జీఎంసి అధికారులు నోటీసులు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు పొన్నూరు రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. కాలనీ మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో రాస్తారోకోలో పాల్గొని సుమారు రెండు గంటలపాటు నిరసన తెలిపారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. స్థానిక ముస్తఫా రాస్తారోకో వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారు. అయితే లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడు తూ ఈ అంశాన్ని ఆధారం చేసుకొని కొందరు రాజకీయం చేయాలని చూస్తున్నారని అని వెళ్లిపోయారు.

# స్పందనపై అలసత్వం వద్దు

చిత్తూరు: వైఎస్సార్ ఆసరా పథకం అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసాను ఇవ్వడమే కా కుండా గుండెనిండా ఆనందాన్ని నింపింది. ఇ చ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా రుణాల మొత్తాలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం జమ చేయనుంది. 2019 ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన హామీ మేరకు రుణాల మొత్తాలను దశల వారీగా ప్రభుత్వం చె ల్లిస్తోంది. ఇప్పటికే మూడు విడతల్లో 75 శాతం నిధులను జమ చేయగా, మిగిలిన నిధులను కూ డా అక్కచెల్లెమ్మల ఖాతాలకు జ మ కానుంది. దీంతో డ్వాక్రా రుణాల మొత్తాలు పూర్తి స్థాయిలో మహిళల చేతికందుతుంది. మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చు వల్ విధానంతో రుణాల మాఫీ మొత్తాలు అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ చేయనున్నారు. జిల్లాలోని డ్వాక్రా మహిళలకు 2019 ఎన్నికల సమయానికి పెండింగ్‌లో ఉండిన రుణాలు మాఫీ చేస్తామని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2019 ఏప్రిల్ 11వ తేదీకి జిల్లా వ్యాప్తంగా 33.655 సంఘాలకు చెందిన 3,10,635 మంది మహిళా సభ్యుల బ్యాంకు రుణాలు రూ.1,298.13 కోట్లను మాఫీ చేస్తా మని ప్రకటించారు. దీంతో అధికారంలోకి వచ్చి న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దశల వారీగా ప్రతి



ఏటా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాల మొత్తాలను చెల్లిస్తోంది. ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ. 973.78 కోట్లను అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ చేసింది. మిగిలిన రూ. 324.35 కోట్లను నాలుగో విడతగా జిల్లాలోని మొత్తం 33,655 సంఘాలకు చెందిన 3,10,155 మందికి మాఫీ మొత్తాలను ప్రభుత్వం చెల్లించేందుకు చర్యలు తీసుకుంది. ఈ ప్రక్రియతో ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉండిన రుణాల మొత్తాలు అక్కచెల్లెమ్మల చేతికందినట్లవుతుంది.

# రహదారి గుంతలు.. పోయాయి ప్రాణాలు

గుత్తి,:గుత్తి పట్టణంలోని గుత్తి – పత్తికొండ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టరు డ్రైవర్ నాగేంద్ర (35) దుర్మరణం చెందారు. కర్ణాటకలోని హగరి మండలం చీలకుర్తికి చెందిన ఆయన గుత్తి మండలం బాచుపల్లికి చెందిన నీటి ట్రాక్టరు ట్యాంకర్‌కు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గుత్తి నుంచి గుత్తి ఆర్.ఎస్.కు వస్తుండగా రోడ్డులో ఉన్న గోతిలో ట్యాంకర్ అదుపు తప్పింది. ట్యాంకర్ కుదుపులకు అతడు కిందపడి తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుత్తి – పత్తికొండ మార్గం గుంతలు పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నిర్వహణ పనులు కూడా





చేపట్టడం లేదు. ఫలితంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు, ప్రజాప్రనిధులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పత్తి రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టవా?



పెద్దవడుగూరు, గుత్తి, న్యూస్‌టుడే : సీఎం వె.ట్కఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతులను నట్టేట ముంచి అప్పులపాలు చేశారని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. అన్నదాతలు రెండు దఫాలు రోడ్డెక్కి గోడువెళ్లబోసుకున్నా చీమకుట్టినంత కూడా సీఎంలో స్పందన లేదని దుయ్యబట్టారు. పెద్దవడుగూరు మండలంలోని జాతీయ రహదారిపై కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద జేసీ ప్రభాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలసి పత్తిపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు సీసీఐ ద్వారా గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పిన సీఎం ఆ మేరకు ధరలు కల్పించకుండా రైతులను నడ్డివిరిచారని విమర్శించారు. రెండేళ్లుగా పత్తిని ఇళ్లలో నిల్వ ఉంచుకుని, ధరల కోసం వేచిచూస్తున్న రైతుల గోడు వినిపించుకోకుండా జగన్ కఠిన వైఖరి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. మూడేళ్లుగా సరైన ధరలు లేక పీకల్లోతు కష్టాల్లో రైతులు మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన పత్తి ధర క్వింటా రూ. 7,120 కొనుగోలు చేస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పరిగణలోకి తీసుకోకుండా.. రైతుల వద్ద ఉన్న పత్తినంతా.. ఆ మొత్తానికి కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. ఈ సందర్భంలో సీఎం డౌన్‌డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా గుత్తిలోని మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, తర్వాత టోల్‌గేట్ వద్దకు వచ్చి అటు ఇటు వాహనాలను నిలిపివేసి రోడ్డుపై బైఠాయించారు. ధర్నాతో అటుఇటు వాహనాలు సుమారు నాలుగుకిలో మీటర్ల మేరకు స్తంభించిపోయాయి. అనంతపురం వైపు వాహనంలో వెళ్తున్న వైకాపా నాయకుడు పోతుల సురేశ్ దారి ఇవ్వాలని అడగ్గా.. కొంతసేపు ఆగాలని కోరినప్పటికీ ఆయన విన్పించుకోలేదు. అలానే వాహనం వెళ్లాలని ప్రయత్నించగా.. నాయకులు, కార్యకర్తలు అడ్డుకుని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్దవడుగూరు ఎస్ఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని జేసీకి నచ్చజెప్పి ఉన్నతాధికారులతో చర్చించేలా చర్చలు జరపడంతో ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవరెడ్డి, దివాకరరెడ్డి, ఎ.కేశవరెడ్డి, బాలిరెడ్డి, గంగరాజు, ప్రసాద్‌యాదవ్, చిరంజీవులు, కమలమ్మ, వెంకటరమణ, మాజీ ఎంపీపీ రంగయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోడు చెప్పుకోవాలని వెళితే.. అరెస్టులా?:సీపీఐ



ఉరవకొండ: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేశవరెడ్డి, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఉరవకొండ జాతీయ రహదారిలోని మూడు రోడ్ల కూడలిలో సీఎం కాన్వాయ్‌ని అడ్డగించే ప్రయత్నం చేశారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభకు సీఎం జగన్ కాన్వాయ్ బయలుదేరిందని తెలియగానే వారు అక్కడి రహదారిపై బైఠాయించారు. దీనిని గుర్తించి భద్రతా సిబ్బంది వారిని బలవంతంగా అరెస్టు చేసి తరలించారు. వేకువ జామున నుంచే నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. వారిని ప్రత్యేక బస్సుల్లో వజ్రకరూరు, ఇతర పోలీస్‌స్టేషన్ల తరలించారు. నాయకుల ఇళ్లకు పోలీసులు వెళ్లి నిద్రిస్తున్న వారిని స్టేషన్‌కు తరలించారు. వారితో పాటుగా ప్రజా సంఘాలు, యూటీఎఫ్, సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సీఎం వెళ్లిన తరువాత వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో తెదేపా నాయకులు విజయభాస్కర్, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేశ్, ప్యారం కేశవ్, పాలగోవిందు, నర్రా కేశన్న, రాజేష్, రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడం లేదని, వారి దృష్టికి తామేమైనా సమస్యలు తీసుకుపోయినా వాటిని పరిష్కరించే దిశగా పెద్దగా చొరవ చూపడం లేదని జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన వైకాపా ముఖ్య కార్యకర్తలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. బహిరంగ సభ ముగిసిన తరవాత సీఎం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఎల్-1, ఎల్-2 పాసులు పొంది అక్కడ వేచి ఉన్న కార్యకర్తలతో ఆయన రెండు గంటల పాటు గడిపారు. కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందించి వారి నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల చేసినట్లు సమాచారం. కొందరి ఎమ్మెల్యేల అలసత్వ ధోరణిపై నాయకులు రాతపూర్వక ఫిర్యాదులు అందించినట్లు తెలిసింది.

# నీరివ్వని పథకాలు.. విద్యార్థుల అవస్థలు

సూళ్లూరుపేట, :ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో నాడు-నేడు కింద 2020లో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు నీటిశుద్ధి యంత్రాలను అందించారు. అవి నేడు పలు పాఠశాలల్లో వినియోగం లేవు. చిన్న మరమ్మతులతో మూలకు చేరాయి. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు లేక ఇళ్ల నుంచి తీసుకెళ్తున్నారు. సూళ్లూరుపేట మండలంలోని ఇలుపూరు, దామానెల్లూరు, గొల్లలములుపు పాఠశాలల్లో పరిశీలించగా మూడు చోట్ల శుద్ధి నీటి యంత్రాలు పనిచేయడం లేదు. లీకేజీల కారణంగా వినియోగించడం మానేశారు. దామానెల్లూరులో మోటారు మరమ్మతులకు గురికావడంతో నీరు రాక నీటి శుద్ధి యంత్రం పనిచేయడం లేదు. ఇవి పనిచేయడం లేదని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నీటి శుద్ధి యంత్రాలు పర్యవేక్షించే వారికి తెలిపారు. వారు కాలయాపన చేస్తుండటంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.





## అధికంగా మద్యం సేవిస్తున్నారా..?

# అయితే గుండెపోటు వచ్చే ప్రమాదం..!

చాలా మంది చలికాలంలో ఎక్కువగా మద్యం తాగుతారు. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరం వేడెక్కుతుందని చాలా మంది నమ్ముతారు. దీంతో చలికాలంలో ఎక్కువ ఆల్కహాల్ తీసుకోవడం ప్రారంభిస్తారు. కానీ ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం. మీరు కూడా చలికాలంలో అధికంగా మద్యం సేవిస్తున్నట్లయితే మీరు అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే ఈ సీజన్‌లో అధికంగా మద్యం సేవించడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. చలికాలంలో ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని ఉష్ణోగ్రత బాగా తగ్గిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు శరీరంలోని రక్తనాళాలు తగ్గిపోయి బీపీ పెరగడం మొదలవుతుంది. దీనివల్ల గుండెపోటు ముప్పు పెరుగుతుంది. అంతేకాకుండా చలికాలంలో ఎక్కువగా తాగడం వల్ల రక్తం గడ్డకట్టడం, ఫలకం పగిలిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఫలకం చీలిపోవడం, రక్తం గడ్డకట్టడం గుండెపోటుకు కారణాలలో పరిగణించబడుతుంది. చలికాలంలో ఆల్కహాల్ తాగడం వల్ల శరీరానికి కొంత సమయం వెచ్చగా ఉంటుంది. కానీ కొంత సమయం తర్వాత శరీరం పూర్తిగా చల్లగా మారుతుందని, దీని వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అందువల్ల చలికాలంలో అధికంగా మద్యం సేవించడం మానుకోవాలి. ముఖ్యంగా



అధిక రక్తపోటు ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు ఈ సీజన్‌లో మద్యానికి దూరంగా ఉండాలి. చలికాలంలో వృద్ధులు కూడా తమ శరీరంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చలికాలంలో గుండెపోటు రాకుండా ఉండాలంటే శరీరాన్ని వెచ్చటి బట్టలతో కప్పుకోవాలి. చల్లని నీటికి బదులుగా వేడి లేదా గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. రక్తపోటు సాధారణంగా ఉండేలా ప్రయత్నించాలి. వృద్ధులు సకాలంలో మందులు వేసుకోవాలి. దీనితో పాటు ఒత్తిడికి దూరంగా ఉండాలి.

## రాత్రిపూట కాఫీ, టీ లు తాగుతున్నారా..

# అయితే జాగ్రత్తగా మీరు డేంజర్ లో పడ్డట్టే?



ఉదయం లేవగానే మనలో చాలామందికి టీ,కాఫీలు తాగే అలవాటు. కొందరు బ్రష్ చేసుకున్న తర్వాత తాగితే మరికొందరు బెడ్ కాఫీ, టీలు తాగుతూ ఉంటారు. అలా టీ, కాఫీలకు ఈ రోజుల్లో మనుషులు బాగా ఎడిక్ట్ అయిపోయారు.అయితే టీ, కాఫీలు తాగడం మంచిదే కానీ ఎప్పుడు పడితే అప్పుడు తాగడం అస్సలు మంచిది కాదు. కొందరికి రాత్రిపూట కూడా టీ కాఫీ తాగే అలవాటు. మరి రాత్రి సమయంలో కాఫీలు టీలు తాగవచ్చా ఒకవేళ తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం..రాత్రిపూట టీ కాఫీలను అస్సలు తాగకూడదట. రాత్రిపూట టీ కాఫీలను తాగితే ఏమౌతుందో తెలిస్తే మీరు కూడా వెంటనే తాగడం మానేస్తారు. మాములుగా ఒక కప్పు కాఫీలో 150 మిల్లీ గ్రాముల కెఫిన్ ఉంటుంది.ఒక కప్పు చాయ్ లో 150 మిల్లీ గ్రాముల టీఎన్ అనే మందు ఉంటుంది. నిజానికి కాఫీ కానీ టీ కానీ ఆహారం కాదు. అవి ఔషధాలు. కాఫీ, టీ లో ఉండే ఈ స్టిములెంట్స్ నరాల వ్యవస్థను ఉద్రేక పరుస్తాయి. అందుకే కాఫీ కానీ టీ కానీ తాగగానే రీఫ్రెష్ అయినట్టు అనిపిస్తుంది. ఉత్సాహం వస్తుంది. అయితే ఈ స్టిములేషన ఒక గంట మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత వెంటనే నరాల వ్యవస్థ బలహీనం అవుతుంది. అలా.. నరాల వ్యవస్థను అతిగా ఉద్రేక పరచడం ఆ తర్వాత ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల డిప్రెషన్ వచ్చే సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అందుకే టీ కాఫీలను ఎక్కువగా తాగకూడదు. అయితే రాత్రిపూట ముఖ్యంగా అస్సలు తాగకూడదు, రాత్రి పూట మన శరీరం మెలటోనిన్ అనే హార్మోన్ ను విడుదల చేస్తుంది.ఇది కేవలం రాత్రి పూట మాత్రమే విడుదల అవుతుంది. ఈ హార్మోన్ రాత్రి పూట విడుదల అయితేనే నిద్ర వస్తుంది. బాడీ మొత్తం రిలాక్స్ స్టేజ్ లోకి వెళ్తుంది. ఒకవేళ రాత్రి పూట టీ కాఫీలు తాగితే నిద్ర రావడానికి ఉత్పత్తి అయ్యే మెలటోనిన్ అనే హార్మోన్ విడుదల కాదు. దీని వల్ల మనకు నిద్ర పట్టదు. దాని వల్ల నిద్రలేమి సమస్యలు వస్తాయి. శరీరం రిలాక్స్ కాదు. దాని వల్ల భవిష్యత్తులో చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే రాత్రి పూట అస్సలు టీ కాఫీలు తాగకూడదు. ఇంకా కావాలి అనుకుంటే రాత్రి సమయంలో పడుకునేటప్పుడు పాలు తాగి పడుకోవడం ఇంకా మంచిది.

# ఉల్లికాడలతో కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు?

ఉల్లికాడలు ఆరోగ్యానికి చాలా మంచింది. ఇందులో ఉన్న క్రోమియం కంటెంట్ మధుమేహ బాధితులకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే ఇది బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది.ఇంకా గ్లూకోజ్ శక్తిని పెంచుతుంది. ఉల్లికాడలో ఉన్న యాంటీ-బాక్టీరియల్ లక్షణం జలుబు, జ్వరానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఎంతగానో సహాయపడుతుంది. ఉల్లికాడలలోని యాంటి హిస్టమైన్ ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కీళ్ళనొప్పులు, ఉబ్బస చికిత్సకు ఔషధంగా పని చేస్తుంది. ఉల్లికాడలలో స్థూల పోషకాలు ఉండడం వల్ల ఇది జీవక్రియ నియంత్రణకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది. అంతేకాదు..తరచూ ఉల్లికాడలు తినడం వల్ల శరీరంలో కొల్లాజెన్ పెరుగుతుంది. ఇది చర్మం మెరుపును పెంచుతుంది.ఉల్లికాడలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి కూడా సహాయ పడతాయి. వీటిలోని కెమోఫెరాల్ అనే ఫ్లవనాయిడ్ రక్తనాళాలపై ఒత్తిడి లేకుండా, రక్తం సాఫీగా సరఫరా అయ్యేట్లు చేస్తుంది. ఉల్లికాడలను ఎక్కువగా వాడేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. వీటిలోని ఫోలేట్లు గుండె జబ్బులను అదుపులో ఉంచుతాయి. గుండె, రక్తనాళాలకు మంచిది. ఇది కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఉల్లికాడలలో విటమిన్ %జ%, విటమిన్ %దీ%2, థయామిన్ లు



సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ %గా%, విటమిన్ %ఖ% ని కూడా కలిగి ఉంటుంది. ఉల్లికాడలలో కాపర్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, క్రోమియం, మాంగనీసు, ఫైబర్ ఉన్నాయి. ఉల్లికాడలోని సల్ఫర్ కాంపౌండ్ బ్లడ్ ప్రెజర్ స్థాయిలను నియంత్రి0చడానికి, తగ్గించడానికి సహాయ పడుతుంది. ఉల్లికాడలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. కాలేయం చుట్టూ పేరుకుని ఉండే అధిక కొవ్వు తగ్గేలా చూస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారికి ఉల్లి కాడలు దివ్య ఔషధంగా చెబుతారు.. ఉల్లి కాడల్లోని గ్జియాంతిన్ అనే పదార్థం కంటి చూపును మెరుగు పరుస్తుంది.లేత ఉల్లికాడలు గొప్ప రుచిని, పోషకాలను పుష్కలంగా కలిగి ఉంటాయి. కెలరీలు, కొవ్వు తక్కువగా, పీచు ఎక్కువగా ఉండే ఉల్లి కాడలని తరచుగా తినేవారిలో అధికబరువు సమస్య తలెత్తదు. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి.

## అన్నంతో పాటు పచ్చి ఉల్లిపాయను తింటున్నారా..

# అయితే ఇది తప్పకుండా తెలుసుకోవాల్సిందే?



మామూలుగా చాలామందికి భోజనం చేసేటప్పుడు ఆహారంలోకి నంజుకోవడానికి ఏదో ఒకటి ఉండాలి. కొందరు మిక్చర్ , పొటాటో చిప్స్, వడియాలు ఇలా ఏదో ఒకటి నంజుకుని తింటూ ఉంటారు. ఇంకొంతమందికి భోజనం చేసేటప్పుడు పచ్చి ఉల్లిపాయలు తినడం బాగా అలవాటు. అన్ని కూరల్లోకి కూడా వచ్చి ఉల్లిపాయలను తెగ తినేస్తూ ఉంటారు. మరి పచ్చి ఉల్లిపాయలు అన్నంలోకి తినవచ్చా ఒకవేళ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం ఉల్లి శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అలాగే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కూడా ఉల్లిగడ్డ తగ్గిస్తుంది. అందుకే ప్రతి కూరలో ఉల్లిగడ్డను వేసి వంటలు చేస్తూ ఉంటారు. నిజానికి ఉల్లిగడ్డలో క్వెర్సెటిన్ అనే పదార్థం ఉంటుంది. అది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. అది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మంటను తగ్గిస్తుంది. తింటూ ఉంటారు. ఇంకొంతమందికి భోజనం చేసేటప్పుడు పచ్చి ఉల్లిపాయలు తినడం బాగా అలవాటు. అన్ని కూరల్లోకి కూడా వచ్చి ఉల్లిపాయలను తెగ తినేస్తూ ఉంటారు. మరి పచ్చి ఉల్లిపాయలు అన్నంలోకి తినవచ్చా ఒకవేళ తింటే ఏం జరుగుతుందోఅలెర్జీని తగ్గిస్తుంది. బీపీని కంట్రోల్ లో ఉంచుతుంది. ఇలా ఏదో ఒకటి నంజుకుని తింటూ ఉంటారు. ఇంకొంతమందికి భోజనం చేసేటప్పుడు పచ్చి ఉల్లిపాయలు తినడం బాగా అలవాటు. అన్ని కూరల్లోకి కూడా వచ్చి ఉల్లిపాయలను తెగ తినేస్తూ ఉంటారు. మరి పచ్చి ఉల్లిపాయలు అన్నంలోకి తినవచ్చా ఒకవేళ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం ఉల్లి శరీరంలోని వేడినిఅదే పచ్చి ఉల్లిగడ్డను అలాగే భోజనంతో పాటు తినడం వల్ల శరీరంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది.

పచ్చి ఉల్లిగడ్డలో రోగ నిరోధక శక్తిని పెంచే కారకాలు ఎక్కువగా ఉంటాయి. ఉల్లిగడ్డలో విటమిన్స్ కూడా ఉంటాయి. మినరల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని చాలా సమస్యలను దూరం చేస్తాయి. ఉల్లిగడ్డ యాంటీ బ్యాక్టీరియల్ గా , యాంటీ ఆక్సిడెంట్ గా, యాంటీ ఇన్ఫ్లమేటరీ గా పనిచేస్తుంది. అందుకే షుగర్ లేవల్స్ ను కంట్రోల్ చేయాలన్నా ఉల్లిగడ్డ సూపర్ గా పనిచేస్తుంది. పచ్చి ఉల్లిగడ్డ రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. క్యాన్సర్ కారకాలను నాశనం చేయడం, మెటిమలు, చర్మ సంబంధ వ్యాధులను తగ్గించడం, మూత్రాశయ ఇన్ఫెక్షన్ ను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం.. ఇలా చాలా రకాల జబ్బులకు ఒకే ఒక మందు ఉల్లిగడ్డ. ఉల్లిపాయ ముక్కలను కూరలో వేసి వండేటప్పుడు కొన్ని విటమిన్లు ఉండవు. కాబట్టి భోజనం లోకి ఇతర ఆహార పదార్థాలలోకి ఉల్లిగడ్డ తినేవారు ఎటువంటి భయం లేకుండా తినవచ్చు.

# సామాజిక భవనాలు పూర్తయ్యేనా!



గోదావరిఖని:నియోజకవర్గ అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల వినియోగంలో రామగుండం కార్పొరేషన్ వెనకబడింది. నగరంలోని వివిధ కుల సంఘాలకు సామాజిక భవనాల నిర్మాణానికి ఒక్కో దానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు కేటాయించారు. నేటికీ పనులు పూర్తికాకపోగా వాటిని చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మిగతా పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామగుండం నగరపాలక ప్రాంతంలో శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.6.43 కోట్లతో 78 అభివృద్ధి పనులను ప్రతిపాదించగా అందులో కేవలం అయిదు మాత్రమే పూర్తయ్యాయి. మరో 26 పనులకు పలుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. 13 అభివృద్ధి పనులను కేటాయించినా ఇంకా మొదలు పెట్టడం లేదు. ఇలా రామగుండం నగరపాలక ప్రాంతంలో శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల వినియోగం అస్తవ్యస్తంగా మారింది. తమ కుల సంఘం భవన నిర్మాణానికి నిధులు కావాలని కుల సంఘం నాయకులు కోరగా స్థాయిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు కేటాయించారు. అసలు సామాజిక భవనం నిర్మాణానికి నిధులెన్ని అవసరమనే ప్రణాళికలు లేకుండానే నిధులు కేటాయించడంతో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. సాయిబాబా ఆలయం సమీపంలో సుమారు రెండు దశాబ్దాల క్రితం వయోవృద్ధుల కేంద్రం భవనానికి గతంలో రూ.5 లక్షలు కేటాయించగా కేవలం గోడలు, స్లాబుకే పరిమితమయ్యాయి. కొన్ని సామాజిక భవనాల నిర్మాణం కోసం రెండు, మూడు సార్లు నిధులు కేటాయించినా పనులు పూర్తికాకపోవడం అంచనాలకారణంగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కేటాయించిన నిధులతో పాటు మరిన్ని నిధులను ఆయా కుల సంఘాల నాయకులు సమకూర్చుకుంటేనే ఆయా భవన నిర్మాణాలు పూర్తయ్యే అవకాశముంది. ఒకటి రెండు భవనాలు ఇలా పూర్తిస్థాయికి చేరుకున్నాయి.

# కుల గణన సర్వే పక్కాగా చేపట్టండి

## జెడ్పీ సీఈఓ నిదియాదేవి



కూడేరు: కుల గణన సర్వేను తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని జెడ్పీ సీఈఓ నిదియాదేవి ఆదేశించారు. ఆదివారం కూడేరులోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న కుల గణన సర్వేను ఆమె తనిఖీ చేశారు. సర్వే ఏవిధంగా చేస్తున్నారని ప్రజలతోను, సిబ్బందితోను ఆరా తీశారు. 1930లో కుల గణన సర్వే జరిగిందని, మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపడుతోందన్నారు. సర్వేపై నిర్లక్ష్యం వహించకుండా తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్ఏ) పోస్టుల భర్తీలో భాగంగా ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ వై.సుబ్రమణ్యంప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 473 పోస్టులకు గాను 919 మంది ఆన్‌లైన్ పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. మెరిట్, రోస్టర్ ప్రకారం మొదటి విడతలో 206 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలనకు నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సోమవారం ఉదయం 50 మంది, మధ్యాహ్నం 50 మందికి సర్టిఫికెట్ల పరిశీలన కోసం రావాల్సిందిగా సమాచారం ఇచ్చా మన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఈ నెల 23న గ్రామీణ ప్రాంతాల నుంచి ఉరవకొండకు వచ్చేందుకు అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల తెలిపారు. అనంతపురం రీజియన్ పరిధిలోని డిపోమేనేజర్లతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉరవకొండలో సీఎం వైఎస్ జగన్ హాజరయ్యే 'వైఎస్సార్ ఆసరా' సభ కోసం కండీషన్ బస్సులను పంపించాలని డీఎంలను ఆదేశించామన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. మహిళలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం సభకు పంపే బస్సుల కండీషన్‌ను స్థానిక డీఎం బాలాజీతో కలిసి చైర్‌పర్సన్ పరిశీలించారు.

# అదే వృథా.. అందని భగీరథ



పెద్దపల్లి:పెద్దపల్లి పట్టణాన్ని తాగునీటి కష్టాలు వీడటం లేదు. రోజు విడిచి రోజు వదిలే పురపాలిక నీరు తరచూ మురికిగా మారుతుండటంతో ప్రజలకు శుద్ధజలం అందని ద్రాక్షగానే మారింది. పట్టణంలో మూడొంతుల జనాభాకే మిషన్ భగీరథ నీరందుతోంది. కొత్త కాలనీలు, శివారు ప్రాంతాల్లో ఇప్పటికీ వ నులు కొనసాగుతున్నాయి. నీరందిస్తున్న చోట కూడా నిర్వహణపరమైన సమస్యలు వెంటాడుతున్నాయి. పట్టణంలో 50 ఏళ్ల కిందట నిర్మించిన పైప్‌లైన్లు శిథిలం కాగా కొత్త నిర్మాణాలకు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. పాత పైప్‌లైన్లలో ఎక్కువ భాగం విస్తరణ పనులతో రహదారి కిందకు వెళ్లిపోవడంతో లీకేజీల బెడద పెరిగింది. భారీ వాహనాలు వెళ్లిన ప్రతిసారీ పైపులు పగిలిపోవడం పరిపాటిగా మారింది. సాగర్‌రోడ్డు, ప్రగతినగర్, అమర్‌నగర్, వ్యవసాయ మార్కెట్ ప్రాంతం, ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతాల్లో పైపులకు మరమ్మతు చేయడంతోనే నీటి సరఫరా విభాగం సమయం గడిచిపోతోంది. పురపాలిక పరిధిలో అధికారికంగా 9 వేల కుళాయి కనెక్షన్లు, అనధికారికంగా మరో వేయి కనెక్షన్లున్నాయి. మిషన్ భగీరథ కింద ఒక్కో ఇంటికి రెండు నుంచి మూడు వరకు కనెక్షన్లు ఇచ్చారు. అవసరం లేని వాణిజ్య ప్రాంతాల్లోనూ కుళాయిలు బిగించారు. వాటికి బిరడాలు బిగించక నీరు వృథాగా పారుతోంది. విలీన గ్రామాలైన చందపల్లి, రంగంపల్లి, బంధంపల్లిలతో మిషన్ భగీరథ పథకం కొంత మెరుగ్గా ఉంది. పెద్దపల్లి పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా పదేళ్ల కిందట పది బావులు తవ్వించారు. ఇందులో తాళ్లకుంటలోని బావి బురదతో నిండిపోయింది. ఇప్పలబావి, రంగంపల్లి ఉపకేంద్రాల బావులు నిరుపయోగంగా మారిపోయాయి. కుమ్మరిబావి ఒక్కటే ప్రస్తుతం కొన్ని ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని అందిస్తోంది. మిషన్ భగీరథ శుద్ధి కేంద్రం అందుబాటులోకి రాకముందు బొంపల్లి వద్ద నీటిని శుద్ధి చేసి సరఫరా చేసేవారు. ఇప్పుడది నిరుపయోగంగా మారింది. ఈ పరిస్థితుల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయం లేకుండా పోయింది.

# న్యాక్‌లో మెరుగైన గ్రేడింగ్ సాధనే లక్ష్యం



అనంతపురం: న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్)లో మెరుగైన గ్రేడింగ్ సాధనే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఎస్కేయూ వీసీ డాక్టర్ కె.హుస్సేన్‌రెడ్డి సూచించారు. న్యాక్ గ్రేడింగ్‌కు వెళ్లడానికి కాల పరిమితి దాటిన నేపథ్యంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాక్ గ్రేడింగ్‌కు సంబంధించిన అంశాలపై వర్సిటీ పాలక భవనంలో డీన్‌లు, బోర్డ్ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, విభాగాధిపతులతో సోమవారం ఆయన సమీక్షించారు. న్యాక్ గ్రేడింగ్‌కు సంబంధించిన అంశాల పర్యవేక్షణకు ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారని విభాగాధిపతులు పేర్కొనగా, వెంటనే వారిని తప్పించి వర్సిటీ ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నా.. వర్సిటీ వెబ్‌సైట్‌లో తాజా సమాచారం పొందుపరచకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పీజీ అడ్మిషన్ల పెంపుదలపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలన్నారు. అలాగే పీజీ తరగతులు నిర్వహించని ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ఎ.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దారుణ ఘటన.. అసూయతో


# ఆవు పొదుగు కోసిన రైతు! చితకబాదిన స్థానికులు



హిందూపురం : ఇంటిల్లి పాదికీ నిత్యం పాలిచ్చే ఆ ఆవు పట్ల దాని యజమాని అమానుషంగా ప్రవర్తించాడు. తన వద్ద ఉన్నప్పుడు ఎక్కువ పాలు ఇవ్వని మరొక వ్యక్తికి ఆవును అమ్మేశాడు. అయితే అమ్మేసిన తర్వాత ఆవు ఎక్కువ పాలు ఇవ్వడం మొదలు పెట్టింది. దీంతో అసూయతో రగిలిపోయిన రైతు ఆ ఆవు పొదుగును కోసేశాడు. ఆగ్రహించిన స్థానికులు రైతును పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు పట్టించారు. ఈ అమానవీయ ఘటన హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంలో మంగళవారం (జనవరి 23) చోటు చేసుకొంది. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంనకు చెందిన బీరప్ప అనే రైతుకు ఓ అవు ఉంది. అయితే ఆవే తక్కువ పాలు ఇస్తోందని వారం కిందట అదే గ్రామనికి చెందిన మరో వ్యక్తికి దానిని విక్రయించాడు. ఆవును కొన్న సదరు వ్యక్తి నిత్యం ఆవుకు పచ్చిమేత, దాణా అందించడంతో అది ఎక్కువ పాలు ఇస్తోంది. ఈ విషయం తెలుసుకున్న బీరప్ప కోపంతో రగిలిపోయాడు. తన వద్ద ఉన్నప్పుడు తక్కువ ఇచ్చి, వారికి ఎక్కువ ఇస్తోందని బీరప్పలో అసూయ, ద్వేషం కలిగింది. దీంతో గడ్డివాము దగ్గర ఉన్న ఆవు వద్దకు వెళ్లి, కత్తితో దాని పొదుగును కోసేశాడు.

ఆవు ఆర్తనాదాలతో విషయం గ్రహించిన స్థానికులు అతన్ని చితకబాది పోలీసులకు అప్పటించారు. బీరప్ప చేసిన పనికి నోరు లేని మూగ జీవి ప్రాణం అల్లాడిపోయింది. ఇంతటి దారుణానికి పాల్పడిన బీరప్పను కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసకుని, దర్యాప్తు ప్రారంభించారు.

# పునరావాసం.. ఏళ్ల తరబడి జాప్యం



మంథని:మంథని మండలం బిట్టుపల్లి శివారులో చేపట్టిన పునరావాస పనులు ఏళ్ల తరబడి నత్తనడకన జరుగుతుండటంతో భూ నిర్వాసితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సింగరేణి ఉపరితల గని(ఓసీపీ)-2 విస్తరణ కోసం మంథని మండలం అక్కేపల్లి గ్రామాన్ని సంస్థ స్వాధీనం చేసుకోగా పునరావాస పనులు తొమ్మిదేళ్లుగా కొలిక్కి రావడం లేదు. ఉపరితల గని విస్తరణ కోసం సింగరేణి 2013లో నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రామంలోని 656 ఎకరాల వ్యవసాయ భూమి, 648 ఇళ్లు సేకరించి నిర్వాసితులకు పరిహారం చెల్లించింది. 2016లో అవార్డు పాస్ చేసినా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించలేదు. నోటిఫికేషన్ జారీ చేసిన 2013 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లిస్తామని అధికారులు పేర్కొన్నారు. గ్రామస్థులు మాత్రం అవార్డు పాస్ చేసిన 2016ను కటాఫ్‌గా నిర్ధారించాలని కోరారు. అయినా 2013 నాటికి 18 ఏళ్లు నిండిన 817 మందిని మాత్రమే సింగరేణి అర్హులుగా గుర్తించింది. వీరికి 2023లో రూ.7.61 లక్షల చొప్పున మొత్తం రూ.10.12 కోట్లు చెల్లించింది. అక్కెపల్లి పంచాయతీ పరిధి తుర్కపల్లిలో 133 మందికి, అక్కేపల్లిలోని 684 మందికి పునరావాస కాలనీలో స్థలాలు కేటాయించింది. అక్కేపల్లిలో సింగరేణి భూసేకరణలో నిర్వాసితులకు అన్యాయం జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు నంబర్లు వేసిన దాదాపు 300 ఇళ్లకు పరిహారం అందలేదని, 18 సంవత్సరాలు నిండిన 250 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ రాలేదని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. అక్కేపల్లి నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి బిట్టుపల్లి శివారులో తొమ్మిదేళ్ల కిందట కాలనీ పనులు చేపట్టినా ఇప్పటికీ పూర్తి కాలేదు. అక్కేపల్లి వాసులకు ఇచ్చిన స్థలాల్లో పనులు జరుగుతున్నా, అంతకంటే ముందు చేపట్టిన తుర్కపల్లి గ్రామస్థుల కాలనీలో ముందుకు సాగడం లేదు. అక్కేపల్లి కాలనీలో దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో వైద్య ఆరోగ్య ఉపకేంద్రం, పంచాయతీ భవనం, మూడు అంగన్‌వాడీ కేంద్రాలు, నీటి ట్యాంకు, కమ్యూనిటీ, పాఠశాల భవనాలు, మూడు పోచమ్మ ఆలయాలు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్తు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు.పునరావాస కాలనీలో అంతర్గత రహదారులు నిర్మించినా ప్రధాన రోడ్ల పనులు చేపట్టలేదు. తాగునీటి కోసం పైపులైన్లు నిర్మించలేదు. అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. పోచమ్మ ఆలయాల పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు బోర్లు వేయలేదు.

# ప్రతిపాదనలే.. పనులెక్కడ?




పుత్తూరు,:జిల్లాలోని మార్కెట్ కమిటీ పరిధిలోని రోడ్లు అభివృద్ధికి రెండేళ్ల క్రితం మార్కెటింగ్ శాఖ అధికారులు హడావుడిగా ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 22 మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు హడావుడిగా వాటిని గుర్తించి జిల్లా అధికారులకు నివేదించారు. వాటికి పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 257 పనులు, 712.5 కిమీ మేర రోడ్లకు రూ.70.66 కోట్లు అవసరమని నివేదించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయా కమిటీల పరిధిలో ఉన్న ఆస్తులను నాబార్డుకు తనఖా పెట్టి నిధులు తెచ్చి రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తలచింది. ఇందుకు నాబార్డు అంగీకరించలేదు. ఫలితంగా రెండేళ్లుగా ఈ దస్త్రాలు ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉన్నాయి. పుత్తూరు మార్కెట్ కమిటీ పరిధిలోని వడమాలపేట మండలంలో నాలుగు రోడ్ల అభివృద్ధికి కమిటీ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించగా ఆమోదం లభించింది. రుణాలు తీసుకుని రోడ్లు అభివృద్ధి చేయాలని తలచినా నాబార్డు అధికారులు రిక్తహస్తం చూపడంతో పనులు చేపట్టలేదు. గతంలో మార్కెట్ కమిటీలకు చెక్‌పోస్టుల ద్వారా ఆదాయ వనరులు పుష్కలంగా వచ్చేవి. ధాన్యం, మామిడి సీజన్‌లో సెస్ ద్వారా ఆదాయం వచ్చేది. వీటిని ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రస్తుతం కమిటీల్లో వేతనాలకు కూడా వెంపర్లాడాల్సిన దుస్థితి. కమిటీలకు ఆదాయం పుష్కలంగా ఉన్న సమయంలో గ్రామాల్లో పశువైద్య శిబిరాలు, రోడ్ల మరమ్మతులకు నిధులు ఆయా కమిటీల ఆదాయం నుంచి కొంత ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో కమిటీలను తనఖా పెట్టి రుణాలు పొంది రోడ్లు నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఆలోచనకు నాబార్డు గండి కొట్టింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన రోడ్ల మరమ్మతులు గత రెండేళ్లుగా చేపట్టలేదు. దీంతో ప్రజలు వాటిపైనే రాకపోకలు సాగించలేక తిప్పలు పడుతున్నారు.

# కాసులు కురిపిస్తున్న ఇసుక దందా



నిర్మల్, : నిర్మల్ జిల్లాలో యథేచ్ఛగా ఇసుక దందా కొనసాగుతున్నది. భవన నిర్మాణాలు భారీ సంఖ్యలో జరుగుతుండడంతో విపరీతంగా డిమాండ్ ఉంది. నిర్మల్ పట్టణంతోపాటు, భైంసా, ఖానాపూర్ ప్రాంతాల్లో ఇసుక డంపులే దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ నాయకులు, గ్రామాల అభివృద్ధి కమిటీ(వీడీసీ)లకు ఆదాయ వనరుగా మారింది. వీడీసీలు తమ పరిధిలోని వాగులకు వేలం నిర్వహించి, అనధికారికంగా తవ్వుకునేందుకు అనుమతులు ఇస్తున్నాయి. భూగర్భ గనుల శాఖ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పట్టించుకోక పోవడంతో దందా నిరంతరాయంగా కొనసాగుతున్నదనే విమర్శలున్నాయి. నిర్మల్ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతమంతా ఇసుకకు కేంద్ర బిందువుగా మారింది. కడెం, పెంబి, ఖానాపూర్ మండలాల పరిధిలో ప్రవహించే పల్కేరి వాగు దందాకు అడ్డాగా మారింది. అలాగే భైంసా సమీపంలో గల సుద్దవాగు, దాని ఉప వాగుల నుంచి కూడా తరలిస్తున్నారు. చిట్యాల, స్వర్ణ వాగు పరీవాహక ప్రాంతంలోని ఆలూరు, బోరిగాం, కౌట్ల, వెంగ్వాపేట్ గ్రామాలను కేంద్రంగా చేసుకుని పెద్ద మొత్తంలో తీసుకెళ్తున్నారు. చాలా చోట్ల ఇసుక డంపులు కనిపిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేయడం అనుమానాలకు తావిస్తున్నది. ఫలితంగా.. ప్రభుత్వం కోట్లాది రూపాయల రాయల్టీని కోల్పోతున్నది. కాగా.. ఇసుక తరలింపు భూగర్భ జలాలపై కూడా పడనున్నది. గ్రామాల సరిహద్దు గుండా ప్రవహిస్తున్న వాగులపై అక్కడి వీడీసీలు గుత్తాధిపత్యాన్ని చ లాయిస్తున్నాయి. ఇసుకను తరలించేందుకు వేలం పాటలు నిర్వహించి అనధికారిక హక్కు లు కల్పిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో రశీదులను ముద్రించి అనుమతులను జారీ చేస్తున్నాయని సమాచారం. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు వీడీసీ మాట కు ఎదురు చెప్పలేని పరిస్థితులు కొనసాగుతున్న కారణంగా ఇసుక దందా దర్జాగా సాగుతున్నది. వీడీసీలు ఇసుకకే కాకుండా బెల్టు షాపులు, కూల్‌డ్రింక్ షాపులు, చికెన్ దుకాణాలకు కూడా వేలం పాటలు నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ నిధులను అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా.. ఆశించిన అభివృద్ధి కనిపించడం లేదన్న ఫిర్యాదులున్నాయి. ఇసుక దందా వెనుక రాజకీయ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నాయకులు కూడా అధికారులను పక్కదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు కూడా కొన్నిచోట్ల ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. ఆ తర్వాత సీజ్ చేసిన ఇసుకకు రహస్యంగా వేలం నిర్వహించడంతో తమ అనుయాయులే తక్కువ ధరకే దక్కించుకుంటున్నారు. ఇలా అంతా ఒక కనికట్టును తలపించే విధంగా కొనసాగుతున్నది. అధికారులు స్పందించి అక్రమంగా సాగుతున్న ఇసుక వ్యాపారాన్ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంకా ఎన్నాళ్లీ యాతన!



పెద్దాపురం: అధ్వానంగా మారిన రహదారులపై ప్రయాణం చేయలేక వాహనచోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. అడుగడుగునా గుంతలు, ఛిద్రమైన రూపుకోల్పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి పెద్దాపురం మండలం కట్టమూరు, జె.తిమ్మాపురం నుంచి జగ్గంపేట వెళ్లే ర.భ.శాఖకు చెందిన ప్రధాన రహదారి గుంతలమయంగా ఉంది. 2016లో సుమారు రూ.5 కోట్లతో దీనిని ప్రారంభించారు. గుత్తేదారుకి ఇంకా రూ.కోటి వరకు బకాయిలు పడడంతో చేసేదిలేక మధ్యలో పనిని వదిలేశాడు. ఈ రహదారి కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరం, ఏలేశ్వరం, ఏజెన్సీ మండలాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం, సామర్లకోట మీదుగా కాకినాడకు ఏడీబీ ప్రధాన రహదారి వెళ్తోంది. సుమారు 25 కి.మీ. రహదారి విస్తరణకు సుమారు రూ.300 కోట్లు కేటాయించారు. ఇప్పటి వరకు సుమారు రూ.200 కోట్లు బిల్లులు చెల్లించారు. ఇంకా రూ.100 కోట్ల వరకు బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారుడు రహదారి నిర్మాణాన్ని మధ్యలో నిలుపుదల చేశాడు.

# స్విగ్గీ, ఫ్లిప్ కార్ట్ ల్లోనూ ఉద్యోగాల కోత!



ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ, ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్ కార్ట్ లు వచ్చే కొన్ని నెలల్లో ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. వాల్ మార్ట్ యాజమాన్యంలోని ఈ కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్ లో సుమారు 1,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. పనితీరు ఆధారంగా వార్షిక పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది పర్ఫార్మెన్స్ బేస్డ్ గా తీసుకున్న నిర్ణయమేనని, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం కాదని తెలుస్తోంది. ఇటీవల జరిగిన త్రైమాసిక టౌన్ హాల్ సమావేశంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ కళ్యాణ్ కృష్ణమూర్తి ఉద్యోగులతో మాట్లాడుతూ.. గ్రోసరి విభాగంలో వృద్ధి నమోదు అయిందని తెలిపారు. గత ఏడాది ఫోన్ పే తో తెగతెంపులు చేసుకున్న ఫ్లిప్ కార్ట్ తన సొంత యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్) కి ఆర్బీఐ నుంచి ఆమోదం పొందిందని కృష్ణమూర్తి ఉద్యోగులకు తెలిపారు. యూపీఐ లావాదేవీల కోసం ఇతర థర్డ్ పార్టీ యూపీఐలపై ఆధారపడకుండా ఉండడానికి వినియోగదారులకు ఇది సహాయపడుతుంది. స్విగ్గీ త్వరలో ఐపీఓకు రానుందన్న వార్తల నేపథ్యంలో.. ఈ లేఆఫ్ ను తెరపైకి తీసుకువచ్చింది. ఐపీఓను ప్రకటించడానికి ముందే సుమారు 350-400 మంది ఉద్యోగులను తొలగించాలని స్విగ్గీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది వ్యయ తగ్గింపు నిర్ణయం కాదని, సంస్థ నిర్వహణ సామర్థ్యాలను పెంచే ప్రయత్నాల్లో భాగమని స్విగ్గీ చెబుతోంది. ప్రస్తుతం స్విగ్గీలో సుమారు 6,000 మంది ఉద్యోగులు ఉన్నారు. బెంగళూరుకు చెందిన స్టార్టప్ కంపెనీ అయిన స్విగ్గీ ఈ ఏడాది చివర్లో ఐపీఓకు రానుంది. ఫ్లిప్ కార్ట్ న్యూ బిజినెస్ మాజీ హెడ్ ఆదర్శ్ మీనన్ ఈ నెల ప్రారంభంలో జూమ్ కార్ లో చేరారు. కంపెనీ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కృష్ణ రాఘవన్ గత అక్టోబర్ లో వైదొలగగా, ఫ్లిప్ కార్ట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉత్కర్ష్ బి గత ఏప్రిల్ లో వెళ్లిపోయారు. స్విగ్గీ నుంచి నిష్క్రమించిన వారిలో బ్రాండ్ అండ్ ప్రొడక్ట్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ (వీపీ) ఆశిష్ లింగంనేని, ఇన్ స్టామార్ట్ రెవెన్యూ అండ్ గ్రోత్ హెడ్ నిషాద్ కెంక్రే, రెవెన్యూ అండ్ గ్రోత్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్వీపీ) అనుజ్ రాఠీ ఉన్నారు. అమెరికాకు చెందిన అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ ఇన్వెస్కో ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ స్విగ్గీ విలువను వరుసగా రెండోసారి 8.3 బిలియన్ డాలర్లకు పెంచింది.

## టాటా, ఎయిర్‌బస్ మధ్య ఒప్పందం..


# ఇండియాలోనే హెలికాప్టర్ల తయారీ..




టాటా గ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్‌లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్లు తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు %ఎ%125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోదీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు, ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు. వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం నలభై -295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. "దేశ నిర్మాణానికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్-ఇన్-ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండటమే కాకుండా దేశంలో హెలికాప్టర్ మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది" అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు. "భారతదేశంలో మొట్టమొదటి హెలికాప్టర్ అసెంబ్లింగ్ సౌకర్యాన్ని ప్రైవేట్ రంగంలో ఏర్పాటు చేయడం పట్ల టాటా గ్రూప్ సంతోషిస్తున్నది. ఈ సదుపాయం భారతదేశం, ఎగుమతి మార్కెట్ల కోసం ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎయిర్‌బస్ సింగిల్ ఇంజన్ హెలికాప్టర్ కోసం ఎయిర్‌బస్ భాగస్వామ్యంతో చివరి అసెంబ్లీ లైన్‌ను కలిగి ఉంటుంది" అని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ అన్నారు.

## బజాజ్ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ అదుర్స్..

# చార్జ్ చేస్తే హైదరాబాద్ నుంచి సూర్యపేట వెళ్లొచ్చు



మీరు కొత్తగా ఎలక్ట్రిక్ స్కూటర్ కొనే ప్లానింగ్‌లో ఉన్నారా అయితే గుడ్ న్యూస్. ఎందుకని అనుకుంటున్నారా అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే. మార్కెట్‌లోకి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ వచ్చింది. దిగ్గజ టూవీలర్ తయారీ కంపెనీ బజాజ్ ఆటో ఇటీవలనే చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్‌లో కొత్త వెర్షన్ తీసుకువచ్చింది. ఇందులో అదిరే ఫీచర్లు ఉన్నాయి. ధర కూడా అందుబాటోలోనే ఉంది. కొత్త ఈవీ కొనే ప్లానింగ్‌లో ఉన్న వారు దీన్ని ఒకసారి పరిశీలించొచ్చు. ఇంతకీ బజాజ్ చేతక్ ఈవీ కొత్త వెర్షన్ మోడల్‌లో ఎలాంటి ఫీచర్లు ఉన్నాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం. కంపెనీ రెండు వేరియంట్ల రూపంలో ఈ మోడల్ తీసుకువచ్చింది. అర్బన్, ప్రీమియం అనేవి ఇవి. ఓలా ఎస్1 ప్రో, టీవీఎస్ ఐక్యూబ్, సింపుల్ వన్, ఏథర్ 450ఎక్స్ వంటి మోడళ్లకు పోటీగా కంపెనీ కొత్త వెర్షన్ లాంచ్ చేసింది. కొత్త చేతక్ ఎలక్ట్రిక్ టూవీలర్ ధర రూ. 1.15 లక్షలుగా ఉంది. ఇది అర్బన్ వేరియంట్‌కు వర్తిస్తుంది. ఇక ప్రీమియం వేరియంట్ ధర రూ. 1.35 లక్షలుగా ఉంది. ఈ ధరలు ఎక్స్‌షోరూమ్ ఢిల్లీవి. ప్రీమియం వేరియంట్‌లో టెక్‌ప్యాక్ వెర్షన్ ఉంటుంది. ఇందులో కనెక్టివిటీ ఫీచర్లు అదనంగా ఉంటాయి. కాల్ అలర్ట్, డిస్‌ప్లే థీమ్ కస్టమైజేషన్, మ్యూజిక్ కంట్రోల్, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటివి పొందొచ్చు. అలాగే అదనంగా హిల్ హోల్డ్, స్పోర్ట్ మోడ్, రివర్స్ మోడ్, 5 ఇంచుల టీఎఫ్‌టీ కలర్ స్క్రీన్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. ఈ కొత్త చేతక్ ఈవీలో కంపెనీ 3.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చింది. దీని టాప్ స్పీడ్ గంటకు 73 కిలోమీటర్లు. ఒక్కసారి చార్జ్ చేస్తే ఈ స్కూటర్ 127 కిలోమీటర్లు వెళ్తుందని కంపెనీ పేర్కొంటోంది. అలాగే క్విక్ చార్జ్ ఫెసిలీ ఉంది. 30 నిమిషాలు చార్జ్ చేస్తే 15 కిలోమీటర్లు వెళ్లొచ్చు. బ్యాటరీ ఫుల్ అవ్వడానికి 4 గంటల 30 నిమిషాలు పడుతుంది. ఇంకా ఫోన్ యాప్ కనెక్టివిటీ ఫీచర్ కూడా ఉంది.

# రక్షణ రంగంలోకి జేఎస్‌డబ్ల్యూ గ్రూప్




దిల్లీ: రక్షణ రంగంలోకి అడుగుపెట్టినట్లు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ప్రకటించింది. ఎక్స్‌ట్రీమ్ ఆఫ్-రోడ్ వాహన కంపెనీ జెకో మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడం ఇందుకు నేపథ్యం. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు చెందిన జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఈ కొనుగోలు చేపట్టింది. కొత్త కంపెనీ పేరును జేఎస్‌డబ్ల్యూ జెకో మోటార్స్ (జేఎస్‌డబ్ల్యూ జెకో)గా మార్చారు. జస్కిరత్ సింగ్ నగ్రా ఆధ్వర్యంలోని వ్యవస్థాపకులు ప్రమోట్ చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ జెకో.. రక్షణ త్వ శాఖ నుంచి రూ.250 కోట్ల విలువైన ఆర్డరును దక్కించుకున్నట్లు సంస్థ తెలిపింది. ఇందులో భాగంగా 96 స్పెషలిస్ట్ మొబిలిటీ వాహనాల (అటార్ ఎన్1200)ను తయారు చేసి, సరఫరా చేయాల్సి ఉంటుంది. చండీగఢ్‌లో కొత్తగా ఏర్పాటైన తయారీ ప్లాంటులో వీటిని తయారు చేస్తారు. ఈ ఏడాది జూన్ కల్లా సాయుధ దళాలకు వీటిని సరఫరా చేయనున్నారు. నేడు జరగనున్న గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో జేఎస్‌డబ్ల్యూ అటార్ ఎన్1200ను ప్రదర్శించనున్నారు. బ్రిటన్‌కు చెందిన కోపాటో డిజైన్ చేసిన షెర్ప్ ఎన్1200కు ఈ అటార్ ఎన్1200 దేశీయ వెర్షన్ అని చెప్పొచ్చు.

# ఈవీ వాహన రంగంలోకి యాపిల్..

ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలు దుమ్మురేపుతున్నాయి. ప్రజల నుంచి అనూహ్య డిమాండ్ రావడంతో స్టార్టప్ కంపెనీల నుంచి టాప్ కంపెనీల ఈవీ రంగంలో తమ పెట్టుబడులను విస్తరిస్తున్నాయి. ఇటీవల కాలంలో టాప్ టెక్ కంపెనీ అయిన యాపిల్ కూడా ఈవీ రంగంలోకి అడుగుపెట్టాలని ఎదురు చూస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రాజెక్ట్ టైటాన్ పేరుతో యాపిల్ ఈవీ వాహన రంగంలోకి అడుగుపెట్టనుంది. అయితే యాపిల్ టైటాన్‌కు సంబంధించిన ఈవీ కారు 2028లో విడుదల అవుతుందని వెలువడుతున్నాయి. 2015లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ అనేక అవాంతరాలు, కార్యనిర్వాహక టర్నోవర్ సమస్యలను ఎదుర్కొంది. ముఖ్యంగా స్టీరింగ్ వీల్ లేని ఆటోమెటిక్ వాహనం రిలీజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే యాపిల్ కారు గురించి వివరాలను తెలుసుకుందాం. యాపిల్ వైస్ ప్రెసిడెంట్ కెవిన్ లించ్ 2021 నుంచి ప్రాజెక్ట్ టైటాన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. అతని మార్గదర్శకత్వంలో, కంపెనీ ఎలక్ట్రిక్ వాహనం కోసం దాని దృష్టిని సర్దుబాటు చేసింది. డ్రైవర్ ప్రమేయం లేకుండా పూర్తిగా ఆటోమెటిక్ కారు కోసం ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను కంపెనీల తగ్గించింది. 2028 ఆపిల్ కారు ఇతర ఎలక్ట్రిక్ వాహనాలతో అంటే ముఖ్యంగా టెస్లాలో ఉన్నటువంటి పరిమిత స్వయంప్రతిపత్తి లక్షణాలను అందిస్తుందని భావిస్తున్నారు. సవరించిన ప్రణాళిక ఆపిల్ కారును లెవెల్ 2 ప్లస్ సిస్టమ్‌గా ఉంచింది. టెస్లాకు ఆటోపైలట్ సిస్టమ్‌ను పోలి ఉండేలా డ్రైవర్లు శ్రద్ధగా, నియంత్రణకు సిద్ధంగా ఉండాల్సి వస్తుంది. యాపిల్ మొదట్లో అనుకున్నట్లు ప్రారంభ స్థాయి 4 ఆటోమెటిక్ లక్ష్యం నుంచి వైదొలగాలనే నిర్ణయం సవాళ్లతో నియంత్రణ పరిమితులకు సంబధించి యాపిల్ అంగీకారాన్ని ప్రతిబింబిస్తుంది.

# నాణ్యమైన విద్యకు అధిక ప్రాధాన్యం



బోయినపల్లి, :విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో చెన్నాడి శాంతమ్మ, హన్మంతరావు, మార్తాండరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలతో పాటు గ్రామ పంచాయతీ భవనం, కోరెం సింగిల్‌విండో ఆధ్వర్యంలో సొసైటీ ఆర్థిక బ్యాంకు, గోదాంను చొప్పదండి మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ముఖ్య రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాంఘిక సంక్షేమశాఖ రివ్యూ సమావేశం ఇటీవల నిర్వహించినట్లు చెప్పారు. అందులో పాల్గొన్న పదిహేను మంది ఐఏఎస్ అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్నట్లు తెలిపారని వివరించారు. పాఠశాలలు, గురుకులాలకు సంబంధించి మార్పులు చేర్పులు, సొంత భవనాల నిర్మాణం, హాస్టల్ మెస్‌ఛార్జీల పెంపు, ఇతర అంశాలపై ప్రతిపాదనలు తీసుకున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనన్నారు. ఎంత కష్టమైనా పిల్లలను చదివించాలన్న తపన పెరిగిందన్నారు. విద్యావంతులుంటే కుటుంబంలో మార్పు జరుగుతుందన్నారు. మేడిపల్లి సత్యం, తాను విద్యార్థి సంఘం రాజకీయాల నుంచి వచ్చినట్లు గుర్తుచేశారు. ఎక్కడైనా విద్యాలయాలు బాగుపడుతున్నాయంటే, సమస్యలు పరిష్కారమవుతున్నా యంటే తాము ముందున్నట్లేనని చెప్పారు. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి, మార్పు బాధ్యత తమపై ఉందని.. అభివృద్ధి చేసి తీరుతామన్నారు. కోరెం గ్రామానికి పరిమితం కాకుండా మండలంలోని ప్రతి గ్రామంలో పాఠశాలల అభివృద్ధి అదనపు గదులు, శౌచాలయాలు, వైద్యానికి సంబంధిం చి సామాజిక బాధ్యతగా సహకారం అందించాలని మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావుకు సూచించారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. చెన్నాడి కుటుంబం ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో సర్పంచి చెన్నాడి రాజ్యలక్ష్మి, టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్‌రావు, ఎంపీపీ వేణుగోపాల్, ఎంపీటీసీ సభ్యురాలు మమత, డీసీఎంఎస్ ఛైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్‌లు వెంకట్రామారావు, కిషన్‌రెడ్డి, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతుల కల్పనకు ప్రణాళిక



వేములవాడ : దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునే భక్తులకు వసతులు మెరుగుపర్చేందుకు ఆలయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాజన్న సన్నిధిలో జరిగే మహా శివరాత్రి జాతరకు ముందే ఈ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. వీరంతా ఆలయ పార్కింగ్ స్థలంలో విడిది చేస్తుంటారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పెద్దఎత్తున వచ్చే వాహనాల పార్కింగ్ స్థలంలో మౌలిక వసతులు అంతంత మాత్రంగానే ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు పార్కింగ్ స్థలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించారు. స్వామివారి దర్శనానికి వచ్చే వాహనాలు సజావుగా పార్కింగ్ స్థలానికి చేరుకునేందుకు వీలుగా రూ.10 లక్షలతో రెండు చోట్ల ర్యాంపులు నిర్మించారు. ర్యాంపు నుంచి పార్కింగ్ స్థలం మీదుగా వీఐపీ రోడ్డుకు వెళ్లేందుకు అనువుగా మరో రూ.8 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు పూర్తయితే భక్తులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం పార్కింగ్ స్థలం నుంచి రోడ్డు సరిగా లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ స్థలంలో రెండు చోట్ల ర్యాంపుల నిర్మాణాలతో పార్కింగ్ స్థలానికి వచ్చే భక్తులకు ఇబ్బందుల తొలగిపోనున్నాయని అధికారులు చెబుతున్నారు. పార్కింగ్ స్థలంలో అదనంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మాణానికి ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. రూ.4 లక్షల అంచనాలతో పార్కింగ్ స్థలంలోని మూలమలుపు ర్యాంపు పక్కన, గోశాల ఎదురుగా రెండు ప్రాంతాల్లో మొబైల్ మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి పూనుకున్నారు. ఈ ప్రాంతంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక భక్తులు అత్యవసరాల్లో బహిరంగ ప్రదేశాలకు వెళ్తున్నారు. పార్కింగ్ స్థలం నుంచి ఆలయ ధర్మగుండానికి వెళ్లే గేట్ల వద్ద రూ.4 లక్షలతో సీసీ నిర్మాణం చేసేందుకు సైతం తగిన అంచనాలు సిద్ధం చేశారు. రాజన్న ఆలయ ధర్మగుండానికి మిషన్ భగీరథ పైపులైను ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. టీటీడీ ధర్మశాల వెనుక ఇప్పటికే మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిర్మించారు. అక్కడి నుంచి నేరుగా పైపులైను ద్వారా ఆలయ ధర్మగుండానికి నీరు సరఫరా జరిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పైపులైను పూర్తయితే ధర్మగుండంలో గంటల వ్యవధిలోనే నీటిని నింపడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుతం ధర్మగుండంలో నీరు రంగు మారితే తొలగించి తిరిగి కొత్త నీటిని నింపడానికి మూడు రోజుల సమయం పడుతోంది. ఈ మూడు రోజులు భక్తులు ధర్మగుండం పక్కన నల్లాల వద్ద స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. భగీరథ పైపులైను పూర్తయితే ఆలయానికి నిరంతరం నీటి సరఫరా జరగనుంది.

# నిర్వహణ కొరవడి.. లక్ష్యం నీరుగారి



కోనరావుపేట : గ్రామాలను బలోపేతం చేయటంతోపాటు పారిశుధ్యం మెరుగుపర్చటం, ప్రజల ఆరోగ్యం పెంపునకు ఆహ్లాద వాతావరణం కల్పించటానికి ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా గ్రామానికో పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేసింది. కానీ క్షేత్ర స్థాయి అమలులో పాలకులు, అధికారుల మధ్య సమన్వయలోపంతో నిర్వహణ లేక ఆదరణ కోల్పోతున్నాయి. ఏపుగా పెరిగిన పచ్చని పలు రకాల పండ్ల, పూల, ఇతర మొక్కలు ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనాలు మద్యం ప్రియులకు అడ్డాగా మారటంతో లక్ష్యం నీరుగారుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మూడేళ్లక్రితం గ్రామానికో పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క వనానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.2 లక్షలు కేటాయించగా.. మరికొన్ని గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచి ప్రత్యేక చొరవతో సుమారు రూ.50 వేల వరకు అదనంగా కేటాయించి పనులు చేశారు. వనంలో పలు పచ్చదనం సంతరించే చెట్లతో పాటు పూల, పండ్ల, ఆరోగ్యానికి ఉపకరించే వేప, మొక్కలు నాటారు. మొక్కల మధ్య ప్రజలు నడవటానికి ట్రాక్, కూర్చోవటానికి సిమెంటు, ఇనుప బెంచీలు, ఊయలలు, చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. మొక్కల నిర్వహణకు మూడేళ్ల పాటు ఉపాధి హామీ నిధులు సమకూరడంతో కలుపు మొక్కల నివారణ, చెత్త తొలగింపు, నీరు పోయటం సంరక్షణతో పాటు పర్యవేక్షణ చేపట్టారు. కాగా మూడేళ్లు గడిచిపోవటంతో ఉపాధి హామీ నిధులు నిలిచిపోయాయి. దీంతో ఏపుగా పెరిగిన మొక్కలు నీరులేక ఎండిపోవటంతో పాటు పిచ్చిమొక్కలు పెరిగాయి. కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోయి పశువులు సంచరించటంతో మైదానాన్ని తలపిస్తున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు రెండు, మూడేళ్ల పాటు పచ్చదనంతో కళకళలాడి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించాయి. తర్వాత నిర్వహణ లేక మొక్కలు ఎండిపోయి అధ్వానంగా మారాయి. గ్రామ శివారుల్లో రోడ్ల వెంట ఉండటంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారాయి. అధికారులు స్పందించి ప్రకృతి వనాల నిర్వహణ, సంరక్షణపై దృష్టి సారించాలి. గ్రామాల్లో ప్రకృతి వనాల నిర్వహణ, మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలతో నీరు పోయించటం, చెత్తను తొలగించేలా పంచాయతీ కార్యదర్శులకు సూచించాం. ఉపాధి హామీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించక కొంతమేర ఇబ్బందిగా మారింది. పంచాయతీ సిబ్బందికి అదనపు భారం అవుతోంది.

# ఆటకు దూరం.. వృథాగా ప్రాంగణం



పెద్దపల్లి :పల్లెల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన సామగ్రి పంచాయతీ భవనాల్లో మూలుగుతోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత ఆడుకోవడానికి వీలుగా మూడేళ్ల కిందట పంచాయతీకి ఒక క్రీడా ప్రాంగణం నిర్మించారు. అయితే ఆట సామగ్రి లేకపోవడంతో అవి అలంకారప్రాయంగా మారాయని గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ(సాట్స్) ఆధ్వర్యంలో కిట్లు సరఫరా చేసింది. క్రికెట్, అథ్లెటిక్స్, ఇతర ఆటలకు అవసరమైన వస్తువులు అందులో ఉన్నాయి. కాగా దాదాపు మూడు నెలలుగా అవి పంచాయతీలకే పరిమితమయ్యాయి. గ్రామాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులున్నా శిక్షణ లేకపోవడంతో నైపుణ్యం మరుగునపడుతోంది. అవసరమైన మౌలిక వసతులు లేక సాధన కొరవడింది. పల్లె యువతలో క్రీడా నైపుణ్యం మెరుగుపరిచేందుకు గతేడాది అక్టోబరులో సామగ్రి కిట్లు పంపిణీ చేశారు. ఇందులో క్రికెట్, డంబెల్స్, టీషర్టులు, వాలీబాల్, టెన్నికాయిట్, స్కిప్పింగ్ రోప్స్ తదితర 14 రకాల ఆట వస్తువులున్నాయి. ఎంపీడీవోల పర్యవేక్షణలో కార్యదర్శులకు కిట్ల వినియోగం బాధ్యత అప్పగించారు. జిల్లాలోని 266 పంచాయతీలకు సామగ్రి పంపిణీ చేశారు. ప్రాంగణాల్లో ఆటలపై సాధన చేసిన తర్వాత తిరిగి పంచాయతీ భవనంలోనే అప్పగించాల్సి ఉంటుంది. ఆట సామగ్రి వినియోగంపై ప్రచారం కొరవడింది. చాలా చోట్ల పంచాయతీలకు సామగ్రి వచ్చిన విషయం కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఎవరిని సంప్రదించాలో అర్థం కాకపోవడంతో క్రీడాకారులు సామగ్రి వైపు వెళ్లడంలేదు. దీంతో పంచాయతీ కార్యాలయాల్లో వృథాగా దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల రాజకీయ పలుకుబడితో పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తం 266 పంచాయతీల పరిధిలో మూడేళ్ల కిందట 274 క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. గ్రామాల్లో స్థల సమస్య ఉండటంతో అనువు గాని ప్రదేశాల్లో మొక్కుబడిగా బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. రాళ్లు రప్పలు, పెద్ద పెద్ద గోతులు, చెరువుల శిఖం, విద్యుత్తు స్తంభాలున్న ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో సాధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## మీరు కూడా అలాంటి సమస్యలతో బాధపడుతున్నారా..

# అయితే వాము అస్సలు తీసుకోకండి

వాము వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. భారతీయులు చాలా రకాల వంటల్లో ఈ వాముని ఉపయోగిస్తూ ఉంటారు. అందుకే ప్రతి ఒక్కరు వంటింట్లో మసాలా దినుసులతో పాటుగా ఈ వాము కూడా తప్పనిసరిగా ఉంటుంది. పాము ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి సమస్యలను నివారిస్తుంది. అలాగే జలుగు, దగ్గు నుంచి ఉపషమనం పొండానికి కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వామును డైరెక్ట్ గా నమలడం గానీ లేదంటే నీళ్లతో కలిపి తీసుకుంటారు. గొంతు సమస్యలు, విషజ్వారాలను కూడా తగ్గించడంలో కూడా సహాయపడతుంది. వాము రుచి కారంగా, ఘాటుగా ఉంటుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, హైబీపీ, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు వామును వాడితే వెంటనే ఉపషమనం లభిస్తుంది. అలాగే ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అలాగే విటమిన్ ఏ, సీ, ఈ, కే లతోపాటు కాల్షియం, పొటాషియం, ఐరన్, పాస్ఫరస్ తదితర పోషకాలు కూడా వాములో ఉంటాయి. అందువల్ల మనకు అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి వాము ఉపశమనాన్ని ఇస్తుంది. అంతేకాకుండా వాములో ఉండే థైమిన్ అనే రసాయనం యాంటీ బ్యాక్టీరియల్ గా పనిచేసి ఫంగల్ ఇన్ ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. దీంతో చాలా మంది వామును డైరెక్ట్ గా కాని ఫుడ్ ద్వారా తీసుకుంటారు. వాటర్ లో కూడా కలుపుకుని తాగవచ్చు. వాము ఆరోగ్యానికి మంచిదే కదా



అని మోతాదుకు మించి తీసుకుంటే మాత్రం పలు రకాల అనారోగ్య సమస్యలు తప్పవు. గ్యాస్, మంట నుంచి ఉపషమనం పొందడానికి చాలామంది వాము ను ఎక్కువగా తీసుకుంటారు. దీని వల్ల యాసిడ్ రిఫ్లక్స్, గ్యాస్ వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. అలాగే గర్భిణులు వామును తీసుకోకపోవడమే మంచిది. అలాగే వేడి ఎక్కువగా ఉండేవారు కూడా వామును ఎక్కువ మొత్తంలో తీసుకోకూడదు. అలాగే ఎలర్జీ ఉన్నవారు కూడా వామును ఎక్కువగా తీసుకోకూడదు. దీనివల్ల వాంతులు, వికారం వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వామును డైరెక్ట్ గా అతిగా తీసుకుంటే నోటిలో మంట, పుండ్లు అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే వామును అవసరం మేరకే తీసుకోవాలి. అలాగే పైన చెప్పిన సమస్యలు ఉన్నవారు కూడా వామును తీసుకోకపోవడం మంచిది.

## 18 ఏళ్లలోపు పిల్లలు ఎలా ఇన్వెస్ట్ చేయాలి..

# చిన్న పొదుపు పెద్ద ప్రభావం..!

పిల్లలు చిన్న వయసులోనే పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే జీవితంలో తొందరగా స్థిరపడుతారు. అంతేకాకుండా ఆర్థిక విషయాలపై పట్టు సాధిస్తారు. ఎవరి జీవితంలోనైనా ఇన్వెస్ట్‌మెంట్ అనేది ఎప్పుడో ఒక సమయంలో ప్రారంభం కావాల్సిందే. ఈ ప్రయాణం ఎంత త్వరగా ప్రారంభమైతే దీర్ఘకాలంలో అంత ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు. తల్లిదండ్రులు తన బిడ్డ లేదా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం ఇన్వెస్ట్ చేయాడానికి అనేక ఆప్షన్స్ ఉన్నాయి. ఇవి పిల్లలకు సురక్షితమైనవి దాని నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. వాటి గురించి తెలుసుకుందాం. జీవిత బీమా మంచి పెట్టుబడిగా చెబుతారు. చిన్న వయస్సులోనే ఇన్సూరెన్స్ తీసుకుంటే అధిక రాబడిని పొందవచ్చు. ఇది కాకుండా ప్రీమియం కూడా తగ్గుతుంది. అదే సమయంలో రాబడులు పెరుగుతాయి. అంతేకాకుండా జీవిత బీమా ద్వారా పిల్లల జీవితాన్ని కవర్ చేయవచ్చు. పిల్లలు బ్యాంకులో చేయవచ్చు.సురక్షితమైన పెట్టుబడిగా చెబుతారు. పిల్లలు కోరుకుంటే దీర్ఘకాలికచేయవచ్చు. దానిపై మంచి వడ్డీని పొందవచ్చు. అంతేకాకుండా




వారి కోరిక మేరకు సమయాన్ని ఎంచుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. పిల్లలు తమ డబ్బును ఆదా చేసుకోవడానికి పిగ్గీ బ్యాంకులను ఉపయోగిస్తారు. పిల్లలకు ఏ డబ్బు వచ్చినా తమ పిగ్గీ బ్యాంకులో పొదుపు చేస్తారు. పిల్లలు ఆ డబ్బును పిగ్గీ బ్యాంకులో సేవ్ చేయకుండా ప్రతి నెలాఖాతాలో సేవ్ చేయవచ్చు. డబ్బు ఇన్వెస్ట్ చేయడం వల్ల ప్రజలు దానిపై వడ్డీని అధికంగా పొందుతారు.

## ఆల్కహాల్ కంటే మీరు రోజూ తినే ఈ ఆహారాలే కాలేయాన్ని

# దారుణంగా ప్రభావితం చేస్తాయి...జాగ్రత్త...!



కొన్ని ఆహారాలు మీ శరీరానికి మంచివి మరియు మరికొన్ని ప్రమాదకరమైనవి ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా మన ఆహారమే మన శరీరాన్ని ఆరోగ్యవంతంగా చేస్తుంది మరియు మనం తినేవి దానిని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల కాలేయం దెబ్బతింటుందని చిన్నప్పటి నుంచి మనకు నేర్పుతున్న ఆచారం. కానీ దురదృష్టవశాత్తు, మద్యం కంటే కొన్ని ఆహారాలు మన కాలేయానికి ఎక్కువ హాని కలిగిస్తాయి.ఆరోగ్యకరమైన కాలేయం ఆరోగ్యకరమైన శరీరానికి కేంద్రం, కాబట్టి దానిని ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోస్ట్‌లో, ఆల్కహాల్ కంటే కాలేయానికి ఏ ఆహారాలు ఎక్కువ హానికరమో మీరు తెలుసుకోవచ్చు. శీతల పానీయాలు ద్రవ రూపంలో అధిక మొత్తంలో చక్కెర తప్ప మరొకటి కాదు, మరియు చక్కెర కాకుండా, శీతల పానీయాలలో విటమిన్లు లేదా ఖనిజాలు వంటి ఉపయోగకరమైన ఏదీ ఉండదు. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల మన కాలేయంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది చివరికి అధికంగా జమ అవుతుంది మరియు కొవ్వు కాలేయ వ్యాధికి కారణమవుతుంది. మన మొత్తం కేలరీలలో 10% మాత్రమే చక్కెర నుండి రావాలని సిఫార్సు చేయబడింది. ప్రాసెస్ చేయబడిన మాంసం కాలేయానికి చెడ్డది, ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో సంతృప్త కొవ్వు ఉంటుంది, ఇది తరచుగా తిన్నప్పుడు ఆల్కహాల్ కంటే కాలేయం దెబ్బతింటుంది. ప్రాసెస్ చేసిన మాంసాల మాదిరిగా, వేయించిన ఆహారాలలో సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. సంతృప్త కొవ్వును ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం సక్రమంగా పనిచేయడం కష్టతరం అవుతుంది మరియు కాలక్రమేణా కాలేయ వ్యాధులకు దారితీస్తుంది. శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్ల యొక్క అనియంత్రిత వినియోగం మరియు అధిక మొత్తంలో చక్కెర కొవ్వు కాలేయ వ్యాధి అభివృద్ధికి దారితీస్తుంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం శరీరానికి మంచిది కాదు. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిల్వ ఉంటుంది. ప్యాకేజ్డ్ ఫుడ్ వంటి ఉప్పు అధికంగా ఉండే ఆహారాన్ని నివారించడం మీ కాలేయ ఆరోగ్యానికి మంచిది. ఇందులో ప్రొటీన్ అధికంగా ఉండి కండరాల నిర్మాణానికి ముఖ్యమైనది అయినప్పటికీ, ఎక్కువ ప్రొటీన్‌ని జీర్ణం చేసుకోవడం వల్ల కాలేయానికి మేలు చేయడం కంటే ఎక్కువ హాని చేస్తుంది. ప్రొటీన్‌ను జీర్ణం చేయడం చాలా కష్టమైన ప్రక్రియ మరియు అది కాలేయంలో పేరుకుపోయినప్పుడు అది కొవ్వు కాలేయ వ్యాధికి కారణమవుతుంది.

## ఆదాయ పన్నును లెక్కించడం ఎలా

# ఈ టెక్నిక్స్‌తో చాలా ఈజీగా నేర్చుకోవచ్చు..




ఆదాయ పన్నును లెక్కించడం చాలా మందికి పెద్ద సమస్య. అందుకే నిపుణుల సహాయం తీసుకుంటారు. ఆదాయం ఎక్కువగా ఉన్నవారు, వివిధ మార్గాల ద్వారా ఆదాయం ఉన్నవారు సర్టిఫైడ్ నిపుణుల సహకారం తీసుకోవడం మంచిదే. కానీ, వేతన జీవులు, పెద్దగా ఇతర ఆదాయ మార్గాలు లేనివారు సొంతంగానే ఆదాయ పన్నును లెక్కించుకుని, ఐటీఆర్ ను ఫైల్ చేయవచ్చు.

ఉద్యోగ, వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆదాయ పన్ను (%×అ-షశీఎవ ఖుఇ%) ను ప్రభుత్వం విధిస్తుంది. వేతన జీవులకు, వారి సంపాదనపై ఆదాయపు పన్నును ఎలా లెక్కించాలో అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఇందులో పన్ను రేట్లను తెలుసుకోవడమే కాకుండా, మీకు అర్హత ఉన్న వివిధ మినహాయింపుల గురించి కూడా తెలుసుకోవడం మంచిది. ఇన్ కం టాక్స్ ను లెక్కించడంలో సహాయపడే టూల్స్ ఇంటర్నెట్ లో చాలా ఉన్నాయి. 1. మీ స్థూల ఆదాయాన్ని గుర్తించండి:మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవడానికి ముందు మొత్తం వార్షిక ఆదాయాన్ని గుర్తించాలి. ఉదాహరణకు, మీ జీతం నెలకు రూ. 83,333 అయితే, మీ వార్షిక స్థూల ఆదాయం రూ. 83,333 %ఇ% 12ౌ రూ. 10,00,000 అవుతుంది. 2. మినహాయింపులు, అలవెన్సులు: ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ) వంటి కొన్ని అలవెన్సులను మినహాయించవచ్చు. మీ హెచ్ఆర్ఏ మినహాయింపు ఏడాదికి రూ. 1,20,000 అనుకుందాం. అప్పుడు, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 10,00,000 - రూ. 1,20,000ౌ రూ. 8,80,000 అవుతుంది. 3. సెక్షన్ 80సీ కింద మినహాయింపులు: మీరు వివిధ సెక్షన్ల కింద మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఒకవేళ మీరు పిపిఎఫ్ లో రూ .1,50,000 పెట్టుబడి పెడితే, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 8,80,000 - రూ. 1,50,000ౌ రూ. 7,30,000 లకు తగ్గుతుంది. 4. స్లాబ్ ల వారీగా: పన్ను రేట్లు స్లాబ్ ల వారీగా ఉంటాయి. ఒకవేళ, మీ ఆదాయం 10% పన్ను రేటు పరిధిలోకి వస్తే.. మీరు మీ ఆదాయమైన రూ. 7,30,000 లలో 10 శాతమైన రూ. 73,000 లను పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. 5. సెస్ మరియు సర్ చార్జ్: వర్తించే వారికి, హెల్త్ సెస్, ఎడ్యుకేషన్ సెస్ సాధారణంగా 4% ఉంటుంది. అంటే, మీరు చెల్లించే పన్నుపై 4% సెస్ మొత్తం కలుస్తుంది. అంటే, మీరు చెల్లించే మొత్తం రూ. 73 వేలు అయితే, దానిపై 4% సెస్ రూ. 2,920 కలిపితే, మొత్తం పన్ను రూ. 75,920 అవుతుంది. 6. టిడిఎస్ (): మీ యజమాని ఇప్పటికే కొంత పన్నును మినహాయించినట్లయితే, ఆ మొత్తాన్ని పన్ను నుంచి తగ్గించవచ్చు. అంటే, ఒకవేళ మీ ఎంప్లాయర్ రూ. 15 వేలు మినహాయిస్తే, మీరు చెల్లించాల్సిన మొత్తం రూ. 75,920 - రూ. 15,000ౌ రూ. 60,920 లకు చేరుతుంది. 1. తెలివిగా ఇన్వెస్ట్ చేయండి: ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్ లేదా జీవిత బీమా పాలసీల వంటి సెక్షన్ 80సీ పెట్టుబడులను ఉపయోగించండి. ఈ పెట్టుబడులు మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడమే కాకుండా భవిష్యత్తు కోసం కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయడంలో సహాయపడతాయి. ఉదాహరణకు, ఈఎల్ఎస్ఎస్ పన్ను ఆదా యొక్క ద్వంద్వ ప్రయోజనాలను అందిస్తుంది. ఈక్విటీ ఎక్స్ పోజర్ కారణంగా అధిక రాబడిని కూడా ఇస్తుంది. అదేవిధంగా, పీపీఎఫ్ గ్యారెంటీ రాబడితో పాటు పన్ను లేని వడ్డీతో సురక్షితమైన పెట్టుబడిగా నిలుస్తుంది.

## అసిడిటీ, గ్యాస్, పొట్టకు సంబంధించిన

# ప్రతి సమస్యకు పరిష్కారం.. చిటికెడు ఇంగువ..!

ఈ రోజుల్లో జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా సార్లు ప్రజలు ఆహారం తిన్న తర్వాత ఎసిడిటీ, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చని మీకు తెలిసిందే. అయితే క్రమరహిత జీవనశైలి, అతిగా తినడం, మసాలా లేదా వేయించిన ఆహారం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, అధికంగా కెఫిన్ వాడకం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితిలో అసిడిటీ, గ్యాస్ వంటి అన్ని కడుపు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో మీకు సహాయపడే ఒక ఇంటి నివారణ గురించి ఈ రోజు మేము మీకు చెప్పబోతున్నాం. ఈ పరిస్థితిలో మీరు కూడా కడుపు సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతుంటే మీరు దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో కలుపుకొని తినవచ్చు. మీరు అజీర్ణం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను నివారించాలనుకుంటే వంట చేసేటప్పుడు చిటికెడు ఇంగువ జోడించండి. నిజానికి ఇది ఆహారానికి సువాసన, రుచిని జోడించడమే కాకుండా అనేక కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. నిజానికి ఇంగువ జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ-గ్యాస్ ఏజెంట్ అపానవాయువు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. తరచుగా గ్యాస్‌తో బాధపడేవారు తప్పనిసరిగా తమ ఆహారంలో ఇంగువను ఉపయోగించాలి. ఈ ప్రయోజనాలే కాకుండా కడుపులోని నులిపురుగులను తొలగించడంలో ఇంగువ కూడా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే క్రిమిసంహారక లక్షణాలు అనేక



విధాలుగా ప్రభావవంతంగా ఉంటాయి. ఇంగువ సహజమైన కార్మినేటివ్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల కడుపులో వాపు నుండి అపానవాయువు, జీర్ణక్రియ వరకు అనేక సమస్యలలో ఇది చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. మీరు రోజువారీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తే.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది కాకుండా ఇంగువ పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తలనొప్పి, వాపు వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడతాయి.

## వంట గ్యాస్ కనెక్షన్ వేరే వారికి బదిలీ చేయాలా

# ముందు దీని గురించి తెలుసుకోండి..

వంట గ్యాస్ అనేది అనివార్యంగా మారిపోయింది. ప్రతి కుటుంబం ఎల్పీజీ కనెక్షన్ ను కలిగి ఉంటోంది. ఒకవేళ ఎవరైన తీసుకోలేకపోతే ప్రభుత్వమ పలు పథకాల ద్వారా ఉచిత కనెక్షన్ ను అందిస్తోంది. కొత్త కనెక్షన్ తీసుకునే ప్రక్రియ కూడా చాలా సులభతరం చేశారు. వ్యక్తిగతంగా మీరు డిస్ట్రిబ్యూటర్ను సందర్శించే అవసరం కూడా లేకుండా ఇంట్లో నుంచే ఆన్ లైన్లోనే కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ప్రస్తుతం అందుబాటులో ఉంది. హెచ్పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ వంటి కంపెనీలు మన దేశ అంతటా ఎల్పీజీ సిలెండర్లను వినియో గదారులకు అందిస్తున్నాయి. ఎల్పీజీ కనెక్షన్ తీసుకోవడం ద్వారా పౌరులకు వివిధ సేవలు అందుతాయి. వాటిల్లో కొత్త నివాసితులకు కనెక్షన్‌ను బదిలీ చేయడం, ఇష్టపడే సమయంలో డెలివరీ కోరడం, పంపిణీదారులపై ఫీడ్‌బ్యాక్, ఫిర్యాదులను కూడా పరిగణనలోకి తీసుకోవడం వంటివి ఉంటాయి. కాబట్టి, మీ కేవైసీ వివరాలను ఎల్పీజీ పంపిణీదారులతో అప్‌డేట్ చేయడం మంచిది. అయితే మీరు మీ ఇంట్లో ఎల్పీజీ కనెక్షన్‌ని కలిగి ఉన్న వ్యక్తి పేరును మార్చాలనుకుంటే ఏం చేయాలి అది సాధ్యమవుతుందా అంటే సాధ్యమవు తుందని



చెబుతున్నారు డిస్ట్రిబ్యూటర్లు. కానీ అది కేవలం బంధువుల విషయంలోనే మాత్రతే సాధ్యమవుతుందని చెబుతున్నారు. అలాగే కనెక్షన్ హోల్డర్ మరణించిన సందర్భాల్లో కూడా ఇది వర్తిస్తుంది. ఎల్పీజీ కనెక్షన్‌ని వేరే పేరుకు బదిలీ ప్రక్రియ ఇండియన్ ఆయిల్ కంపెనీలో ఎలా ఉంటుందో తెలుసుకుందాం..కుటుంబ సభ్యునికి కనెక్షన్ బదిలీ సులభంగా అవుతుంది.

# యాపిల్ జ్యూస్.. ఇలా చేసుకుని తాగితే బరువు తగ్గుతారు..



ధికబరువు.. ఇది చాలా మందికి అనేక రకాల సమస్యల్ని తెచ్చిపెడుతుంది. ఆహారపు అలవాట్లు, శారీరకశ్రమ లేకపోవడం, పనిభారం, ఒత్తిడి మొదలైనవి కూడా బరువు పెరగడానికి కారణాలు. బరువు తగ్గాలని చాలా ప్రయత్నాలు చేస్తుంటాం. డైట్, వ్యాయామాలు ఎన్నిచేసినా.. బరువు తగ్గడం లేదని ఫీలవుతుంటాం. కేవలం ఇవే కాకుండా.. కొన్ని చిట్కాలు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. వాటిలో ఒకటి యాపిల్ జ్యూస్. బరువును తగ్గించే యాపిల్ జ్యూస్ ను ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా తాగితే.. వారంరోజుల్లోనే తేడా కనిపిస్తుంది. మరి బరువును తగ్గించే ఈ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. గ్రీన్ టీ - 1ప్యాకెట్- యాపిల్ -తరిగినది 1 కప్పు-అల్లం - పావుకప్పు-ఆపిల్ సైడర్ వెనిగర్ - 2 టేబుల్ స్పూన్లు-నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు- ముందుగా గ్రీన్ టీ బ్యాగ్ తీసుకుని 200 మిల్లీలీటర్ల వేడినేటిలో వేసి బాగా నానబెట్టాలి. తర్వాత మిక్సింగ్ జార్ తీసుకుని అందులో 1 కప్పు మీడియం సైజ్ యా పిల్ కట్ చేసి వేయాలి. దానితోపాటు తురిమిన అల్లం, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం వేసుకోవాలి. తర్వాత చల్లారిన గ్రీన్ టీ వాటర్ సహా.. అన్ని పదార్థాలను వేయాలి. వీటన్నింటినీ మిక్సీలో పేస్ట్ లాగా వేసి గ్రైండ్ చేసుకోవాలి. ఇలా తయారు చేసిన బరువును తగ్గించే జ్యూస్ ను ఫిల్టర్ చేయకుండా ఉదయం, సాయంత్రం తాగాలి. దీనితోపాటు సరైన డైట్ పాటించాలి. కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాలను తినరాదు. నాన్ వెజ్ ఇష్టపడేవారైతే.. చేపలు, రొయ్యలను తినడం మంచిది. మటన్ కు వీలైనంత దూరంగా ఉండాలి.

# ఈసారి మధ్యంతర బడ్జేటేనా




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు ఉండడంతో మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మధ్యంతర బడ్జెట్ అనేది సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు లేదా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వం సమర్పించే తాత్కాలిక ఆర్థిక ప్రణాళిక. దాంతో వచ్చే ప్రభుత్వం పూర్తి బడ్జెట్ వెలువరించనుంది. కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించే వరకు ప్రభుత్వ వ్యయ అవసరాలను తీర్చడానికి ఇది తాత్కాలిక ఏర్పాటుగా పనిచేస్తుంది. ఏటా మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు యూనియన్ బడ్జెట్ అమల్లో ఉంటుంది. కాబట్టి ఆ తేదీ వరకు మాత్రమే ప్రభుత్వానికి హక్కులు ఉంటాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు జరిగే సాధారణ ప్రభుత్వ వ్యయానికి, మధ్యంతర కాలంలో ఖర్చులను భరించడానికి ప్రస్తుత ప్రభుత్వానికి పార్లమెంటు అనుమతి అవసరం అవుతుంది. అందుకే మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు. ఒకవేళ మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెడితే సాధారణంగా వ్యయం, రాబడి, ఆర్థిక లోటు, ఆర్థిక పనితీరు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనాలు ఉంటాయి. ఇందులో ఎలాంటి ప్రధాన విధాన ప్రకటనలూ ఉండవు. ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళి ప్రకారం, మధ్యంతర బడ్జెట్‌లో ఓటర్లను ప్రభావితం చేసే ఏ పెద్ద పథకాన్నీ చేర్చకూడదు. ప్రస్తుత ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌తో ఆర్థిక సర్వేను సమర్పించాల్సిన అవసరం లేదు. అయితే పన్నుల పెంపు, తగ్గింపు తదితర అంశాలను మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. మధ్యంతర బడ్జెట్ ద్వారా పార్లమెంటు ఎన్నికలకు ముందు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు వంటి ముఖ్యమైన ఖర్చులను తీర్చడానికి పార్లమెంటు వోటాన్ అకౌంట్‌ను ఆమోదిస్తారు. ఎలాంటి చర్చ లేకుండానే దీనికి ఆమోదం దక్కుతుంది. వోటాన్ అకౌంట్ సాధారణంగా రెండు నెలల వరకు చెల్లుబాటు అవుతుంది అవసరమైతే పొడిగించవచ్చు. భారతదేశ ఆర్థిక ప్రణాళిక, పాలనను మధ్య తేడాను అర్థం చేసుకుని బడ్జెట్‌ను విశ్లేషించాల్సి ఉంటుంది. మధ్యంతర బడ్జెట్ ఆర్థిక స్థిరత్వానికి కీలకం కాగా, పూర్తి సంవత్సర బడ్జెట్ రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుంది.

# నిబంధనలకు నీళ్లు.. అక్రమ నిర్మాణాలు



నిర్మల్ :జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. పల్లె ప్రజలు పట్నం'దారి' పట్టడంతో ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. భవన నిర్మాణ అనుమతి విషయంలో ప్ర భుత్వం టీఎస్-బీపాస్ అమలులోకి తీసుకొచ్చినా.. అందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వాటిపై దృష్టి సారిస్తున్న 'పుర' అధికారులు మిగతా వాటిని పట్టించుకోవడం లేదు. ఇళ్ల అనుమతుల పరిశీలనకు వెళ్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటంతో ఈ అనుమతి లేని నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇంటి నిర్మాణ అనుమతుల నిబంధనలు కఠినతరం చేయ దంతో కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్ చేయడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకురావడం లేదు. ఆదర్శ నగర్, సోఫినగర్, రాంనగర్, అస్రానగర్, గాయత్రినగర్, ప్రియదర్శిని నగర్,శాస్త్రినగర్, విద్యానగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నారు. పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు చూస్తూ ఉండిపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వందగజాల స్థలంలో నిర్మిస్తే పదిశాతం స్థలం మున్సి పాల్టీకి కేటాయించాలి. భవనాలకు సెట్‌బ్యాక్ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. పట్టణాల్లో దుకాణ సముదాయాలన్నీ సెట్‌బ్యాక్ (ముందు కొంతస్థలం) లేకుండానే నిర్మిస్తున్నారు. భవనానికీ భవనానికి మధ్య మీటరు నుంచి మీటరున్నర వరకు ఖాళీస్థలం వదలాల్సి ఉండగా ఎవరూ దీనిని పాటించడం లేదు. బహుళ అంతస్తుల విషయంలోనూ జిల్లా ఏర్పడకముందు కేవలం పదిలోపు ఉంటే ఇప్పుడు 50కి పైగా ఉన్నాయి. 'పుర' అధికారుల లెక్కల ప్రకారం 35 వాటికి అనుమతులు ఉండగా.. మిగతావి అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నవే అయినా వాటి నిర్మాణాలు జరిగాయి. భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం వెళ్లడానికి వీలుగా వీటిని నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడున్న వాటిల్లో ఖాళీ స్థలం వదలకపోవడంతో అగ్నిమాపక వాహనం వెళ్లదు. చాలా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు వెళ్లే రహదారులపై ఒక ట్రాక్టరు వస్తే మరొకటి వెళ్లలేని పరిస్థితి. కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు తెచ్చుకున్నా అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, 'పుర' అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణ శివారు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత బహుళ అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న విషయం అధికారులకు తెలిసినా ఆ నిర్మాణం రాజకీయ నేతది కావడంతో మిన్నకుండిపోయారు. మంచిర్యాలరోడ్‌లో రెండు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించినా వాటిపైతీసుకోలే దు. నాలుగు అంతస్తుల వరకు అనుమతులు పొంది వేశారు.

# అవుదాం.. మత్తుకు దూరం!

మిర్యాలగూడ : ప్రస్తుత సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న వాటిలో మత్తు పదార్థాలు ప్రధానమైనవి. ఉమ్మడి జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ విక్రయాలు, వినియోగం ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. సిగరెట్, మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కెనడాలో ఏటా జనవరి మూడో బుధవారాన్ని 'వీడ్‌లెస్ వెడ్నస్‌డే'గా చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగుతున్న మత్తు పదార్థాల విక్రయాన్ని తగ్గించేందుకు ఇటువంటి కార్యక్రమాలు తరచూ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణంగా గంజాయి విక్రయాలు, వినియోగం గుట్టుచప్పుడు కాకుండా సాగుతుంటాయి. మిర్యాలగూడలోని ఓ ప్రాంతంలో అనేక మంది యువత, పాఠశాల విద్యార్థులు సైతం మత్తు మందును సేవిస్తున్నట్లు సమాచారం. వీరు మత్తు మందును ఎవరికి అనుమానం రాకుండా బిళ్లల రూపంలో తీసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు సమాచారం అందించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. 'వీడ్‌లెస్ వెడ్నస్‌డే' వంటి కార్యక్రమాలు తరచూ ఏర్పాటు చేయడం ద్వారా అటు ప్రజల్లో చైతన్యం, ఇటు యువతలో అవగాహన కల్పించేందుకు వీలవుతుంది. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరమని ప్రభుత్వం గత కొన్నేళ్లుగా విస్తృత ప్రచారం చేస్తుంది. కానీ ప్రజల్లో ఎటువంటి మార్పు లేదు. ధూమపానంపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఈ తతంగం యథేచ్ఛగా కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలో సిగరెట్ల



వ్యాపారం నిత్యం రూ.లక్షల్లో సాగుతుందని వ్యాపారులు చెబుతున్నారు. నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడతో పాటు అన్ని పురపాలికలు, మండల కేంద్రాల్లోని పాన్ దుకాణాల్లో సిగరెట్లతో పాటు గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయం, వినియోగం బహిరంగంగానే సాగుతున్నా అధికారుల నుంచి ఎటువంటి చర్యలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏపీలోని విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి సరిహద్దు ప్రాంతాలైన కోదాడ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌ల మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతోంది. ఈ ప్రాంతాల మీదుగా గంజాయి రవాణా చేయడంలో డబ్బు కోసం ఇక్కడి యువత సైతం కీలక పాత్ర పోషిస్తుంటారు. ఈ నేపథ్యంలో తమ కాలనీ, గ్రామాల్లో సైతం యువతను గంజాయికి అలవాటు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ధరణి సమస్యల పరిష్కారమెప్పుడో..?




నల్గొండ : గత భారాస ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధరణి పోర్టల్‌లో నమోదైన సమస్యల పరిష్కారంపై ప్రతిష్టంభన నెలకొంది. కొత్త ప్రభుత్వం ఈ పోర్టల్‌ను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు చూపడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ త్వరలోనే జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై క్షేత్రస్థాయి సమస్యలను చర్చించనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలున్నాయి. కృష్ణపట్టి ప్రాంతంలోనే సుమారు 40 వేల ఎకరాల్లో వివాదాలు ఉండటంతో పాటూ చాలా వాటికి రికార్డులూ లేవు. యాదాద్రి జిల్లాలో పోడు భూములు, కాందిశీకుల భూములపై సమస్యలున్నాయి. మరోవైపు ఎన్నికల నేపథ్యంలో గత మూడు నాలుగు నెలలుగా పోర్టల్‌లో నమోదైన అర్జీలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. కొత్త ప్రభుత్వమూ దీనిపై మరిన్ని మార్గదర్శకాలు ఇస్తుందనే ప్రచారం నేపథ్యంలో అధికార యంత్రాంగం సైతం ధరణిపై దృష్టి సారించడం లేదు. ప్రస్తుతం కేవలం రిజిస్ట్రేషన్ల వరకు మాత్రమే పోర్టల్ పరిమితమైంది. త్వరలోనే హైదరాబాద్‌లో సమావేశం ఉన్న నేపథ్యంలో తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారుల నుంచి ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నారు. దీనికి పరిష్కారమార్గాలు ఏంటనే దానిపైనా స్పష్టత కోరుతున్నారు. గత ప్రభుత్వం టీఎం 33కి సంబంధించి చాలా ఐచ్ఛికాలు ఇచ్చినా ఇంకా పరిష్కారం కాని సమస్యలు ఉన్నట్లు కమిటీ తొలి భేటీలోనే గుర్తించింది. వీటికి మరిన్ని ఐచ్ఛికాలు ఇవ్వడంతో పాటూ క్షేత్రస్థాయిలోనే సమస్య పరిష్కారం అయ్యేలా చూడాల్సి ఉంది. పధానంగా ధరణిలో వచ్చే అర్జీలు నిషేధిత భూముల జాబితాకు సంబంధించినవే ఎక్కువగా ఉంటున్నాయని రెవెన్యూ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఉదాహరణకు ఒక సర్వే నెంబరులోని ఐదెకరాల భూమిని రికార్డుల ప్రక్షాళన సందర్భంగా నిషేధిత భూముల జాబితాలో పెడితే ఆ నంబరులో ఉన్న వందల ఎకరాలు సైతం నిషేధిత జాబితాలో చేరి క్రయవిక్రయాలకు నోచుకోవడం లేదు. ఇది పరిష్కారం కావాలంటే సంబంధిత రైతులు కలెక్టరు, సీసీఎల్ఏ వరకు వెళ్లాల్సి వస్తోంది. మరోవైపు పట్టాదారు పాసుపుస్తకంలో పేరు తప్పుపడటం, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, మిస్సింగ్ సర్వే నెంబర్లకు సైతం భారీగా అర్జీలు వచ్చాయి. గతేడాది డిసెంబరు 18 వరకే నల్గొండ జిల్లా వ్యాప్తంగా 22942 అర్జీలు రాగా.. ఈ నెల రోజుల్లో మరో రెండు వేల వరకు దరఖాస్తులు పెరగొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందులో ఎక్కువగా టీఎం 33కి సంబంధించినవే 16 వేల వరకు ఉండటం గమనార్హం. సూర్యాపేట జిల్లాలో రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా రాగా..యాదాద్రి జిల్లాలో పోడు సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఉన్నతాధికారుల నుంచి సైతం జిల్లా అధికారులకు పరిష్కారంపై ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో వీటిని పరిష్కరించడానికి వారు తర్జనభర్జనలు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వస్తాయని వారు వెల్లడిస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం: పీఓ



దుమ్ముగూడెం: తక్కువ పెట్టుబడితో దిగుబడుల సాధనకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఐటీడీఏ ప్రోత్సహిస్తుందని ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్ అన్నారు. ఎన్.లక్ష్మీపురం, సింగవరం గ్రామాల్లో ఆయన పర్యటించారు. సింగవరంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో సాధ్యాసాధ్యాలపై గిరిజన రైతులను అడిగి తెలుసుకున్నారు. పండించే పంటలు, పెట్టుబడి ఖర్చులు, ఆదాయం, దిగుబడులు, సాగునీరు, విద్యుత్తు సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ పథకం అమలుకు కావల్సిన సామగ్రిని, జీవామృతం, ఘనామృతం తయారీకి అవసరమైన వనరులను గిరిజన రైతులకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

సింగవరం గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఎన్.లక్ష్మీపురం వెళ్లి గోదావరి వరదలకు కొట్టుకుపోయిన చప్టాను పరిశీలించారు. వ్యవసాయ అధికారి ఉదయ్ భాస్కర్, విద్యుత్తు శాఖ ఏఈ మోహన్‌రెడ్డి, గిరిజన రైతులు పాల్గొన్నారు. భద్రాచలం పట్టణం:

# రైలు కూతపై గంపెడాశలు

కరీంనగర్: కొత్త మార్గాల్లో పట్టాల ఏర్పాటుకు గతంలో ఎంపీలు పలు ప్రతిపాదనల్ని అందించారు.. ఇచ్చిన వినతులకు మోక్షం లభించడంతో పాటు ప్రగతి దశలో ఉన్న పనులకు దండిగా నిధులు సమకూరాలని కోరుకుంటున్నారు.. కొత్త రైళ్ల ఏర్పాటు.. అవసరమైన చోట ఆర్వోబీలు.. విద్యుదీకరణ పనులు.. స్టేషన్ల అభివృద్ధికి నిధులు అందాలని ఎదురు చూస్తున్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు ఎప్పటికప్పుడు కొత్తగా వినిపించే రైల్వే ప్రాజెక్టు ఏదైనా ఉందా? అంటే అది మనోహరాబాద్- కొత్తపల్లి మార్గమే.. దాదాపు రెండు దశాబ్దాలుగా ఆగుతూ.. సాగుతూ ఇంకా నడుస్తూనే ఉంది. గతేడాది సిద్దిపేట జిల్లా వరకు రైలు కూత వినిపించింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రం నుంచి గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లి వరకు మొత్తంగా 162 కి.మీ.ల మేర ఈ మార్గాన్ని నిర్మించాలి. రూ.1,200 కోట్ల అంచనాతో మొదలైన ఈ ప్రాజెక్టు వ్యయం ఇంతకింతకు పెరుగుతోంది. గడిచిన మూడు నాలుగేళ్లుగా మాత్రం ఒకింత పురోగతి కనిపించింది. ఏడాదికి దాదాపుగా 37 కి.మీ.ల చొప్పున పట్టాలేస్తూ.. స్టేషన్లను నిర్మించారు. ఇటీవల సిద్దిపేట రైల్వేస్టేషన్ వరకు రైలును నడిపించారు. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలోనూ భూసేకరణతోపాటు సర్వేకు గత బడ్జెట్‌లో నిధుల్ని కేటాయించారు. సగటున ప్రతి బడ్జెట్‌లో రూ.160 నుంచి రూ.200 కోట్లు కేటాయిస్తున్నారు.

ఈసారి ఈ ప్రాజెక్టుకు మరో రూ.200 కోట్లు కేటాయిస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పనుల్లో పురోగతి ఉండనుంది. అమృత్ భారత్ కింద పెద్దపల్లి, కరీంనగర్, రామగుండం రైల్వే స్టేషన్‌లకు నిధులు మంజూరయ్యాయి. ఇటీవల కొన్ని పనులు ప్రారంభమయ్యాయి. ఒక్కో స్టేషన్ ఆధునికీకరణకు




రూ.26.5 కోట్లు వెచ్చించనుండగా..

మొత్తంగా రూ.79.5 కోట్లు అవసరం. ఇప్పటి వరకు వచ్చినవి కాకుండా ఈ బడ్జెట్‌లో రూ.50 కోట్ల వరకు కేటాయించాల్సి ఉంది.కరీంనగర్- మానకొండూర్- హసన్‌పర్తి కొత్త మార్గం కోసం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గతేడాది వినతిని అందించారు. గత బడ్జెట్‌లోనే కేటాయింపులు ఉంటాయనే మాట బలంగా వినపడింది. ప్రస్తుతం నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానంగా ఏర్పాటయ్యే దీని సర్వే, ఇతర పురోగతి కోసం రూ.40 కోట్లు కేటాయిస్తే కొత్త మార్గానికి బాటలు పడ్డట్టే. పెద్దపల్లి- నిజామాబాద్ మార్గం, కాజీపేట- బల్లార్షా మార్గంలో రైళ్ల పొడిగింపు అత్యవసరం. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ బడ్జెట్‌లో అనుకూలమైన నిర్ణయాలు రావాలి. ఉత్తర తెలంగాణలో కీలకమైన పెద్దపల్లి, రామగుండం రైల్వే స్టేషన్లను రైల్వే కూడలిగా ఏర్పాటు చేసేందుకు నిధులను ప్రత్యేకంగా కేటాయిస్తే మేలు జరుగనుంది.

# డబుల్ ఎత్తిపోతలతోనే పంటలకు తడి

రామడుగు:కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంప్‌హౌస్ సమీప గ్రామాల రైతులు సాగునీటి సమస్య తీర్చుకునేందుకు ఇలా ఎత్తిపోతల కాలువలో పంపుసెట్లు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇక్కడి పంట భూములు 321 ఎఫ్.ఆర్.ఎల్ (ఫుల్ రిజర్వాయర్ లెవల్) ఎత్తులో ఉండటంతో ఎస్సారెస్పీ సాగునీటి కాలువల సదుపాయం లేకుండాపోయింది. కొత్తగా వరద కాలువ, గ్రావిటీ కాలువలు తవ్వడంతో వర్షపు నీరు నిలువ లేక వ్యవసాయ బావులు కూడా అడుగంటాయి. గాయత్రి పంప్‌హౌస్ చుట్టు గ్రామాలైన లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి, దత్తోజిపేట, రామడుగు, శ్రీరాములపల్లి, రామచంద్రాపూర్, చిప్పకుర్తిలో పంటల సాగు దుర్భరంగా మారింది. రైతులు ఎత్తిపోతల గ్రావిటీ కాలువలోని నిలువ నీటిని పంపుసెట్లతో రెండోసారి ఎత్తిపోతలు చేపట్టి సాగునీటి కొరత తీర్చుకుంటున్నారు. ఆరు నెలలుగా గాయత్రి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోతలు చేపట్టాక గ్రావిటీ కాలువలో కూడా నీరు అడుగంటాయి. ఇటీవల జంక్షన్



గేట్లు తెరిపించి గ్రావిటీ కాలువ నింపారు. సమీప గ్రామాల రైతులు యాసంగి పంటల సాగు చేపట్టారు. శాశ్వత సాగు నీటి సదుపాయం లేక భూగర్భ జలాలు అడుగంటి సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# అరకొర సేవలు.. ఆధార్ కష్టాలు!

పెద్దపల్లి :సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-కేవైసీ(నో యువర్ కస్టమర్) విధానం లబ్ధిదారులను ముప్పుతిప్పలు పెడుతోంది. రేషన్ కార్డులకు ఈకేవైసీ సమర్పించేందుకు ఈ నెలాఖరుతో గడువు ముగియనుండటంతో ఆధార్ కేంద్రాలకు జనాలు పరుగు పెడుతున్నారు. జిల్లాలో మీ సేవ కేంద్రాలతో పాటు ప్రభుత్వ బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, తపాలా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల ద్వారా అరకొరగా సేవలందుతున్నాయి. దీంతో ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. జిల్లాలోని 14 మండలాల్లో మీసేవ(ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ) కేంద్రాలున్నాయి. వీటిలో ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ముత్తారం, పెద్దపల్లి మండలాల్లో వివిధ కారణాలతో కేంద్రాల నిర్వాహకులను తొలగించారు. వారి స్థానంలో ఇతరులకు బాధ్యతలు అప్పగించలేదు. పెద్దపల్లి సీఎస్‌సీ ఆధార్ కేంద్రాన్ని కూడా మూసివేశారు. ప్రభుత్వ బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, తపాలా కార్యాలయాల్లోని ఆధార్ కేంద్రాలు ఒక ఏజెన్సీ పరిధిలో పని చేస్తున్నాయి. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్యలు తలెత్తినపుడు పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. జిల్లాకేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఆధార్ కేంద్రం 20 రోజులుగా పని చేయడం లేదు. కాల్వశ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు మండలాల ప్రజలు పెద్దపల్లి పట్టణానికి, ముత్తారం మండల ప్రజలు మంథని, రామగిరి మండలాల్లోని



కేంద్రాలకు వెళ్తున్నారు. జిల్లాలో మొత్తం 2,19,268 రేషన్ కార్డులుండగా ఇప్పటివరకు 1,82,537 వేలిముద్రల నమోదు పూర్తయింది. ఇందులో 1,77,465 వేలిముద్రలకు ఆమోదం లభించింది. ఆధార్‌లో పేరు, చరవాణి అనుసంధానం, చిరునామా, నమోదుకు పదేళ్లు పూర్తయిన వారు, పిల్లలు కొత్తగా నమోదు చేసుకోవడానికి, నవీకరించుకోవడానికి నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు కేంద్రాలకు వస్తుండటంతో నిర్వాహకులు ముందుగా పేర్లు నమోదు చేసుకుంటున్నారు. రోజుకు 20 నుంచి 50 మంది వివరాలు మాత్రమే నవీకరిస్తున్నారు. పదుల సంఖ్యలో వచ్చిన వారికి టోకెన్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి బీఎస్ఎన్ఎల్‌లోని కేంద్రం సాంకేతిక సమస్యతో పని చేయలేదు.

# స్పందించని మిల్లర్లు

మహబూబాబాద్: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించింది. బదులుగా మిల్లర్లు మరాడించి సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) పెట్టాలి. అయితే అధికారుల ఉదాసీనతను ఆసరాగా తీసుకున్న పలువురు మిల్లర్లు ధాన్యం అమ్ముకున్నారు. గతేడాది వానాకాలం దిగుమతి చేసుకున్న కొందరు మిల్లర్లు ఇప్పటి వరకు బియ్యం పెట్టలేదు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీలు చేయగా..ల్లర్లు 67శాతం బియ్యం అంటే 1,05,014 మెట్రిక్ టన్నులు ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయిస్‌కి పెట్టాలి. కానీ ఇప్పటి వరకు 85,165 మెట్రిక్ టన్నుల బియ్యం పెట్టగా మరో 20,340 మెట్రిక్ టన్నులు పెట్టాల్సి ఉంది.సీఎంఆర్ పెట్టడం లేదా ఒక సీజన్ ధాన్యం సీఎంఆర్‌ను మరో సీజన్ ధాన్యంతో పెట్టడం కూడా జరుగుతుందనేఇందులో 17 మిల్లుల యజమానులు మాత్రం 100శాతం సీఎంఆర్ పెట్టగా.. 33 మిల్లుల యజమానులు 50శాతానికి పైగా కొన్ని మిల్లుల్లో ధాన్యమే లేదని తేలింది. అసలు ధాన్యం లేకుండా సీఎంఆర్ ఎలా పెడతారు. ధాన్యం ఏమైంది.. అనేది తేలకపోవడంతో రికవరీ కోసం పోలీస్ కేసులు పెట్టిన ఘటనలు జిల్లాలో చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం మిల్లింగ్ చేసి సివిల్ సప్లయిస్, ఎఫ్‌సీఐకి పెట్టాలి.కానీ 2022-23 వానాకాలం తీసుకున్న ధాన్యానికి సంబంధించి బియ్యం కొందరు మిల్లర్లు ఇప్పటి వరకు పెట్టలేదు. వానాకాలం సీజన్‌లో జిల్లాలోని ప్రభుత్వం కేంద్రాల ద్వారా 1,56,737 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్దనుంచి కొనుగోలు చేసింది. జిల్లాలోని 58 మిల్లులకు ఎగుమతి చేశారు. కాగా మిల్లర్లు 67శాతం బియ్యం అంటే 1,05,014 మెట్రిక్ టన్నులు ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయిస్‌కి పెట్టాలి. కానీ ఇప్పటి వరకు 85,165 మెట్రిక్ టన్నుల బియ్యం పెట్టగా మరో 20,340 మెట్రిక్ టన్నులుపెట్టాల్సి ఉంది. ఇందులో 17 మిల్లుల యజమానులు మాత్రం 100శాతం సీఎంఆర్ పెట్టగా..33 మిల్లుల యజమానులు 50శాతానికి పైగా సీఎంఆర్ పెట్టగా.. 8



మిల్లులకు చెందిన యజమానులు మాత్రం నామమాత్రంగా సీఎంఆర్ పెట్టి మొండికేసినట్లు సమాచారం. సీఎంఆర్ పెట్టడంలో జాప్యం చేస్తున్న మిల్లులను తనిఖీలు చేసి ధాన్యం నిల్వలను పరిశీలించాల్సిన అధికారులు ఉదాసీనతగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలు ఉన్నాయి. సివిల్ సప్లయిస్ శాఖలోని కొందరు అధికారులు మిల్లర్లు ఇచ్చే మామూళ్లు, కమీషన్లకు కక్కుర్తి పడి ఇలా చేస్తున్నారని ప్రచారం. దీంతో ధాన్యం దిగుమతి చేసుకోగానే కొందరు మిల్లర్లు ధాన్యం లేదా మిల్లింగ్ చేసిన బియ్యం అమ్ముకోవడం ఆనవాయితీగా మారిందనే ప్రచారం. సీఎంఆర్ పెట్టేందుకు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేయడం, క్వాలిటీ కంట్రోల్ ఉద్యోగులతో మాట్లాడుకోవడం సీఎంఆర్ పెట్టడం లేదా ఒక సీజన్ ధాన్యం సీఎంఆర్‌ను మరో సీజన్ ధాన్యంతో పెట్టడం కూడా జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. కాగా జిల్లా ఉన్నతాధికారి సీఎంఆర్ అవకతవకలపై పూర్తి స్థాయిలో పరిశీలిస్తే మరిన్ని నిజాలు, అధికారుల అక్రమాలు బయటపడే అవకాశం ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI Title-Code:-TELTEL02068